RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



02 మే 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:285

## ప్రతి ఒక్క ఉగ్రవాదిని మట్టుబెడతాం- మోదీ ప్రభుత్వంలో ఎవరూ తప్పించుకోలేరు: కేంద్ర హోంమంత్రి అమిత్ షా



ఢిల్లీ, మే1(భారత్ సమాచార్) దేశం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే మోదీ సర్కారు సంకల్పమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ప్రతి ఒక్క ఉగ్రవాదిని మట్టుబెడతామని పునరుద్ఘాటించారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఏ ఉగ్రవాది తప్పించుకోలేరని చెప్పారు. ఉగ్రవాదంపై పోరులో ప్రపంచమంతా భారత్‌తో నిలుస్తోందన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించే వరకు పోరాటం ఆగదన్నరు, ఉగ్రదాడికి పాల్పడినవారికి తగిన శిక్ష విధిస్తామని పునరుద్ఘాటించారు.

"ప్రధాని మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతాలు కావచ్చు, వామపక్ష తీవ్రవాద ప్రాంతాలు కావచ్చు లేదా కశ్మీర్‌లోని ఉగ్రవాద ప్రాంతాలు కావచ్చు. ప్రతిదానికి మేము గట్టి సమాధానం ఇచ్చాం. ఈ పిరికిపంద దాడి ద్వారా తాము పెద్ద విజయం సాధించినట్లు ఎవరైనా భావిస్తుంటే ఒక విషయం అర్థం చేసుకోండి. ఇది మోదీ ప్రభుత్వం ఎవరూ తప్పించుకోలేరని గ్రహించాలి. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే మా సంకల్పం."గడువు పెంచిన భారత్?

మరోవైపు పాకిస్థాన్? జాతీయులు భారత్ విడిచి వెళ్లిపోవాలన్న గడువు బుధవారంతో ముగియడంతో మరోసారి ఆ ఉత్తర్వులను కేంద్ర హోంశాఖ పొడిగించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తదుపరి ఆదేశాలు వెలువడేవరకు పాక్ జాతీయులు వాఘా-అటారీ సరిహద్దు నుంచి పాకిస్తాన్ వెళ్లేందుకు వెసులుబాటు కల్పించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అంతకుముందు పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ జాతీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్ర ఇచ్చిన ఆదేశాలు ముగియడంతో ఇరుదేశాల మధ్య ఉన్న వాఘా-అటారీ సరిహద్దును మూసివేశారు. వాఘా-అటారీ సరిహద్దు పూర్తిగా మూతపడినట్లు అధికారులు చెప్పారు. దీంతో పంజాబ్‌లోని వాఘా- అటారీ వద్దే పాక్ జాతీయులు నిలిచిపోయారు. పెద్ద సంఖ్యలో వాహనాలు సరిహద్దు వద్ద నిలిచిపోయాయి. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. గురువారం ఇరుదేశాల నుంచి ప్రజలు ఎవరూ సరిహద్దు దాటలేదని అధికారులు వెల్లడించారు. ఐతే పాకిస్థాన్ తన సరిహద్దు మూసివేసినట్లు అధికారులు చెప్పారు.

## కార్మిక సోదరులకు మాటిస్తున్నా.

### ఏ వెసులుబాటు ఉన్నా ప్రతి రూపాయి కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చుపెడతా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి



తెలంగాణలోని అసంఘటిత కార్మికుల కోసం దేశానికి రోల్ మాడల్‌గా ఉండే ఒక మంచి విధానం తీసుకొస్తామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న తరుణంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచనను వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సోదరులందరికీ ముఖ్యమంత్రి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

"మే డే రోజున కార్మిక సోదరులకు మాటిస్తున్నా. ఏ వెసులుబాటు ఉన్నా ప్రతి రూపాయి కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టే బాధ్యత తీసుకుంటా. ఒకనాడు నష్టాల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు జరుగుతున్న ఆర్టీసీలో ఈరోజు లాభాల బాటలో నడిచి జీతాలు చెల్లించుకునే స్థాయికి చేరుకోవడంలో కార్మికుల కృషి ఎంతో ఉంది. ఆర్టీసీని గాడిలో పెట్టి లాభాల వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నాం.

సమ్మెకు వెళ్లాలని చర్చలు చేస్తున్నారు. ఈ సంస్థ మీదే. ఏమాత్రం పట్టింపులకు వెళ్లొద్దు. రాజకీయంగా ఎవరైనా ప్రోత్సహిస్తే, ఏదైనా తప్పుగా నిర్ణయం తీసుకుంటే మొత్తం వ్యవస్థ దెబ్బతినే పరిస్థితి ఉందన్న విషయాన్ని ఆలోచన చేయండి.

మంత్రి తో చర్చించండి. చేయగలిగిందేమున్నా చేస్తాం. ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న ప్రభుత్వాన్ని మళ్లీ సమ్మెల పేరుతో ఏదైనా పొరపాటు జరిగితే, మళ్లీ పునరుద్ధరించడానికి అవకాశం కూడా లేని పరిస్థితులు తలెత్తుతాయి.

మీ అందరి సహకారంతో అన్నింటా తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. కార్మిక చట్టాలను సవరించి కార్మికులను ఆదుకునే విధానాన్ని తెచ్చి దేశానికి మార్గదర్శిగా తెలంగాణ నిలబెడుతాం.


తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు, ఆర్టీసీ కార్మికులు, విద్యుత్ శాఖ కార్మికులు, అసంఘటిత కార్మికుల పాత్ర మరువలేనిది. వారిని ఆదుకోవాలనే ఆలోచనతో సవరించుకుంటూ, సరిచేసుకుంటూ పాలన పరమైన ఎన్నో నిర్ణయాలు తీసుకుంటున్నాం.

సింగరేణి సంస్థ లాభాల బాటలో నడవడమే కాకుండా గతంలో ఎప్పుడూ లేని స్థాయిలో కార్మికులకు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు బోనస్ చెల్లించాం. బీమా సౌకర్యం అమలు చేస్తున్నాం. సింగరేణి సంస్థలను లాభాల బాటలో నడిపించడమే కాకుండా బొగ్గు ఉత్పత్తి పెంచి, కొత్త గనులను కేటాయించి నూతనంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రయత్నిస్తున్నాం. సింగరేణిలో దాదాపు 400 పైచిలుకు కారుణ్య నియామకాలు చేపట్టాం. ఆర్టీసీలోనూ కారుణ్య నియామకాలు చేపట్టాం.

రైతు భరోసా, రైతు రుణమాఫీ, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఆడబిడ్డలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, నిరుపేదలకు సన్నబియ్యం ఇలా రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకం ఆగలేదు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ఇన్ని చేసినా సరిపోతాయని భావించడం లేదు. ఇంకా సమస్యలున్నాయి. కార్మికులకు కష్టాలున్నాయి. వాటన్నింటినీ పరిష్కరించాలంటే కొంత సమయం కావాలి.తెలంగాణలో పూర్తి చేసిన కులగణన ఈరోజు దేశానికి ఆదర్శవంతంగా నిలబడింది. తెలంగాణ మాడలే ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసి వచ్చింది. కులగణన చేస్తామన్నాం. చేశాం. ఎస్సీ వర్గీకరణ చేస్తామన్నాం. చేశాం. ఉద్యోగాలు ఇస్తామన్నాం. ఇచ్చాం. సన్న బియ్యం ఇచ్చాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం... ఇలా చేయగలిగింది ప్రతిదీ చేస్తున్నాం. ఏదైనా సమస్య ఉంటే మీకే చెప్పుకుంటాం. సహకరించండి" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు,కే.కెశవరావ్,మధుయాష్కీగౌడ్ , ఎమ్మెల్యేలు, ఇతరప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### కుల గణనలో తెలంగాణ మోడల్ దేశానికే రోల్ మోడల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 2011లో సేకరించిన కుల గణన వివరాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం బయట పెట్టలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం అయన మీడియాతో మాట్లాడారు.

కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారు.. నాడు ప్రజల మనస్సులోని మాటను గ్రహించి కుల గణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.. తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలోని మా ప్రభుత్వం కుల గణన చేపట్టిందని అన్నారు.

కుల గణనపై శాసనసభలో తీర్మానం చేశాం. తెలంగాణ ప్రభుత్వం చేపట్టినట్లే దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రోడ్లపై మొదలు జంతర్ మంతర్ వరకు.. అక్కడి నుంచి పార్లమెంట్ వరకు ఆందోళనలు చేశాం... మా గళం వినిపించాం. కుల గణన చేపట్టాలని మేం జంతర్మంతర్ లో చేసిన ఆందోళనకు బీజేపీ తప్ప అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. మా డిమాండ్ మేరకు.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనతో వచ్చిన ఒత్తిడి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కుల గణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు.

వందేళ్లుగా ఎవరూ చేయని కుల గణన తెలంగాణలో మా ప్రభుత్వం చేపట్టడంతో ఇప్పుడు కేంద్రం ఆ మార్గంలోకి వచ్చింది. కుల గణనలో తెలంగాణ మోడల్ దేశానికే రోల్ మోడల్. తెలంగాణలో కుల గణన చేపట్టేందుకు మంత్రుల కమిటీని, నిపుణుల కమిటీని నియమించాం. మంత్రుల కమిటీ, నిపుణుల కమిటీ జిల్లా కేంద్రాలకు వెళ్లి ప్రజల డిమాండ్లను విన్నది. ముఖ్యమంత్రిగా ఉన్న నేను కుల గణన ప్రక్రియపై 8 సార్లు స్వయంగా సమీక్ష నిర్వహించానని అన్నారు.

కుల గణనను పారదర్శకంగా... ఎటువంటి లోటపాట్లకు తావు లేకుండా నిర్వహించాం. 90 వేలకుపైగా ఎన్యుమరేటర్ల ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించారు. ప్రతి పది ఎన్యుమరేటర్లపై ఒక సూపర్వైజర్ ను నియమించాం. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు.

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి అనేక సవాళ్లు ఉన్నాయి.. ఉదాహారణకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో బీసీలు ఉన్న బోయలు కర్ణాటకలో ఎస్టీలుగా ఉన్నారు.. తెలంగాణలో ఎస్టీలుగా ఉన్న లంబాడాలు మహారాష్ట్రలో బీసీలుగా ఉన్నారు.. ఇలా వివిధ రాష్ట్రాల్లో వివిధ సమస్యలు ఉన్నాయి. కుల గణన చేపట్టేందుకు మంచి కసరత్తు చేయాలి.. కేంద్ర మంత్రులతో కమిటీ వేయాలి... నిపుణుల కమిటీని నియమించాలి. దేశవ్యాప్త కుల గణనకు విధివిధానాలు (టర్మ్స్ ఆఫ్ రిపరెన్స్) రూపొందించాలి. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న అనుభవాన్నికేంద్రం వినియోగించాలి. మేం కుల గణన చేపట్టిన తీరు... ఇతర అంశాలపై మా దగ్గర ఉన్న సమాచారాన్నిపంచుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. దేశ ప్రజల ప్రయోజనాల విషయంలో మేం రాజకీయాలకు పాల్పడదల్చుకోలేదు. కుల గణనను సమాజ ఎక్స్రేగా రాహుల్ గాంధీ అభివర్ణించారు.... ఎక్స్రేను చూసిన తర్వాతే చికిత్స చేయగలమని అన్నారు. కుల గణన దేశానికి ఎక్స్ రే లాంటిది... దాని నుంచి వచ్చే వివరాల ఆధారంగా విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. కుల గణన విషయంలో మాకు మార్గదర్శకంగా నిలిచిన రాహుల్ గాంధీకి ధన్యవాదాలు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 400 సీట్లు ఇవ్వకపోవడం.... కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే ఇప్పుడు కేంద్రం కులగణనకు అంగీకరించింది. కుల గణనకు కేంద్రం అంగీకరించడం రాహుల్ గాంధీ, ఆయన చేసిన జోడో యాత్ర ఫలితం. బీహార్ చేపట్టిన కుల గణనను కోర్టు తప్పుపట్టడంతో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ రాష్ట్రం చేపట్టిన కుల గణన అశాస్త్రీయం అని చెప్పారని అన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడ్డంకిగా మారారు

### టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ కుల గణన తప్పులు తడక అనడం కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగజారుడు తనానికి నిదర్శనం

బిఆర్ఎస్ తో దోస్తీ కట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిత్యం విషం కక్కడం బీజేపీ నేతలకు అలవాటుగా మారింది

కుల గణన పై కేంద్రం నిర్ణయం తో రాహుల్ సంకల్పం సిద్ధించింది

రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల బృందం కుల గణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించింది

శాసన సభలో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేల సాక్షిగా ఏకగ్రీవ తీర్మానంతో బీసీ కుల గణనకు చట్ట బద్దత కల్పించాం

బీసీల పట్ల మీకు చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ లో బిసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని 50 శాతం రిజర్వేషన్లు పరిమితి ఎత్తివేసేలా పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నా

బీసీ బిల్లు చట్ట బద్దత కోసం ప్రధాని మోదీకి లేఖ రాసే దమ్ముందా

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేక కేంద్ర మంత్రులమని మరిచి మాట్లాడటం వారి అహంకారానికి పరాకాష్ట

పారదర్శక సర్వేపై తప్పుడు ఆరోపణలు చేయడానికి బీసీ బిడ్డగా బండి సంజయ్ ఆత్మ పరిశీలన చేసుకోవాలి

కేంద్రం జనగణన తో పాటు కులగణన నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ విజయం

కేంద్రం దేశ వ్యాప్తంగా కుల గణన ఎప్పుడు నిర్వహిస్తారో ప్రకటించాలి

కుల గణన తో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీది

స్వతంత్ర భారతావనిలో కుల గణన నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ

చారిత్రాత్మక కుల గణన ,ఎస్సీ వర్గీకరణ ,బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయాలతో దేశానికీ ఆదర్శంగా తెలంగాణ

ప్రజాబలం

02 మే 2025 శుక్రవారం

# కులగణనతో బీజేపీ ఫ్యూచర్ ప్లాన్

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత జనాభా గణనను ఆమోదించడం ద్వారా పెద్ద ట్రంప్ కార్డును వాడింది. కాంగ్రెస్ పార్టీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కుల గణనను నిరంతరం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పొలిటికల్ అఫైర్స్ కేబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన సమాచారం ఇస్తూ, తదుపరి జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.ఈ కేబినెట్ కమిటీలో మోదీతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఉన్నారు.కాంగ్రెస్ ఎప్పుడూ కులగణనను వ్యతిరేకిస్తుందని వైష్ణవ్ అన్నారు. 2010లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కులగణన హామీ ఇచ్చారని, కానీ ఆ తర్వాత జరిగిందేమీ లేదని ఆయన అన్నారు.అదే సమయంలో బిహార్ రాజకీయాల్లో కాంగ్రెస్ మిత్రపక్షమైన ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ కూడా కుల గణనను డిమాండ్ చేస్తున్నారు. కానీ, మోదీ ప్రభుత్వం కుల గణనను ప్రకటించడం ద్వారా కాంగ్రెస్, ఖీఏఐ నుండి ఈ అంశాన్ని లాక్కున్నట్లు అయింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలు కుల గణనకు సంబంధించి తమ వ్యూహాన్ని పునఃపరిశీలించవలసి ఉంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా, రాహుల్ గాంధీ, ప్రతిపక్ష పార్టీలు కుల గణన డిమాండ్ కోసం కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నాయి. రాహుల్ గాంధీ తన ప్రసంగాలలో, ప్రచారాలలో చాలాసార్లు తన ప్రభుత్వం ఏర్పడితే కుల గణన నిర్వహిస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తి వేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం కులగణన చేస్తామని ప్రకటించడంతో ప్రతిపక్షాల వ్యూహాన్ని దెబ్బ కొట్టినట్లు అయింది. ఈ నిర్ణయం బీజేపీకి బీహార్ ఎన్నికలకు ముందు రాజకీయంగా చాలా కీలకంగా మారనుంది. దీని కారణంగా, ఒక ప్రధాన ఎన్నికల అంశం కాంగ్రెస్, ప్రతిపక్షాల చేతుల్లోంచి జారిపోయినట్లే.బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కుల గణనను వ్యతిరేకించాయని బీజేపీ ఆరోపిస్తోంది. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన అన్ని జనాభా లెక్కల్లో కులాలను లెక్కించలేదని అన్నారు. కులాల సరైన జనాభా గణన నిర్వహించాలనే ఉద్దేశ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ చూపించలేదని, 2010లో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ లోక్‌సభలో కుల గణనను కేబినెట్‌లో పరిశీలిస్తామని చెప్పారని, అయితే దీని తర్వాత ఒక కేబినెట్ గ్రూప్ మాత్రమే ఏర్పడిందని, ఆ కమిటీ సిఫార్సులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల డేటాను సేకరించడానికి బదులుగా సామాజిక-ఆర్థిక సర్వే మాత్రమే నిర్వహించిందని బీజేపీ ఆరోపించింది. కుల గణనను కాంగ్రెస్ రాజకీయ ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తున్నాయని బీజేపీ చెబుతోంది.కుల గణనలో దేశ పౌరుల కులం ఆధారంగా డేటాను సేకరిస్తారు. దీని వలన ఏ కులం, ఏ వర్గాల జనాభా ఇంకా సామాజిక ప్రయోజనాలను పొందలేదో తెలుస్తుంది. ఈ జనాభా గణనను మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.

అయితే ఇప్పటివరకు సామాజిక-ఆర్థిక జనాభా గణన మాత్రమే నిర్వహించారు.కేబినెట్ నిర్ణయాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.”మేం కొంతకాలంగా కులగణన గురించి చెబుతూనే ఉన్నాం. మోదీ ప్రభుత్వం గతంలో దీనిని వ్యతిరేకించింది, ఏవేవో కారణాలు చూపింది. ఇప్పుడు, వాళ్లు అకస్మాత్తుగా ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.ఈ నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాం. కానీ, దీని అమలుకి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను డిమాండ్ చేస్తున్నాం” అని అందులో రాశారు.కులగణనకు తెలంగాణ రాష్ట్రం ఒక నమూనాగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.ఈసారి జరగనున్న జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర కేబినెట్ చారిత్రక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.”జనగణనతో పాటే కులగణన చేపట్టడం మరింత పారదర్శకతను తీసుకొస్తుంది. రాజకీయ అవకతవకలకు అవకాశం లేకుండా చేస్తుంది” అని ఆయన ఎక్స్‌లో రాశారు.కులగణన నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్‌లో స్పందించారు.”నేడు, తెలంగాణ ఏం చేస్తుందో, దేశం దానిని రేపు అనుసరిస్తుందని నిరూపించాం” అని ఆయన రాశారు.”రాహుల్ గాంధీ దిశానిర్దేశంలో, భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా కులగణన నిర్వహిం చాలని డిమాండ్ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. దానికి అనుగుణంగానే రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే నిర్వహించాం. రాష్ట్ర జనాభాలో 56.32 శాతం మంది వెనకబడిన కులాలకు చెందిన వారని తేలింది.

తెలంగాణ శాసనసభలో సమర్పించిన నివేదిక ఆధారంగా విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానించి, ప్రతిపాదనలు కూడా చేశాం.”అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9న జరిగిన ఏఐసీసీ సమావేశంలో చేసిన తీర్మానం కాపీని జైరాం రమేశ్ పోస్ట్ చేస్తూ, “అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9 నాటి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంపై తీర్మానం చేసి, ఆమోదించింది.

అసలు జరగకపోవడం కంటే, ఆలస్యంగానైనా జరగడం మంచిదే” అని ఆయన రాశారు.

# మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి.ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.

మౌనం వీడితే మహిళా గెలిచినట్లే, మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు,సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 4-2025, ఏప్రిల్ నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు:

సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా ఈవెటీజర్స్ 45 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

45 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగింది

హాట్స్పాట్ 36

షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 260 సార్లు సందర్శించడం జరిగింది.

షీ టీమ్స్ 47 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.

సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.

సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.

ఈ సందర్భంగా పోలీస్ కమిషన మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.

ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్ధిపేట భరోసా సెంటర్..

మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్

లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది.

భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098 డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.

స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు ఏప్రిల్ నెలలో 21 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యా భర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 18 కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమ పథకాలు

### కష్టపడి పని చేసే కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తాం
### మక్తల్ ఎమ్మెల్యే, జిల్లా పరిశీలకులు వాకటి శ్రీహరి ముదిరాజ్
### పార్టీ కోసం పనిచేసే వారికే ఛాన్స్
### ఎమ్మెల్సీ శంకర్ నాయక్

నల్లగొండ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేద ప్రజల సంక్షేమం, ప్రజల అవసరాలను గుర్తించి ముందుకెళ్తుందని మక్తల్ ఎమ్మెల్యే, జిల్లా పరిశీలకులు వాకటి శ్రీహరి ముదిరాజ్ అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సమస్యలను అధిగమిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది సామాన్యులకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. పార్టీ లేనిదే ప్రభుత్వం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు నిరంతరం కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. వారందరికీ సముచితస్థానం కల్పించాల్సిన బాధ్యత పార్టీ పెద్దలపై ఉందని అన్నారు. రాబోయే ఎన్నికలలో వారికి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. కార్యకర్తల సమస్యలను కూడా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. గత పదిహేనుగా అధికారం లేకున్నా పార్టీ కోసం ఎంతోమంది కష్టపడి పనిచేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తమకు న్యాయం జరగడంలేదని కొంతమంది పార్టీ శ్రేణులు నిరూత్సాహంలో ఉన్నారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడనిదే ఎవరు గెలవరని అన్నారు.

నిరంతరం పార్టీ కోసం కష్టపడిన పని చేసిన వారికి తప్పనిసరిగా న్యాయం జరుగుతుందని అన్నారు. నా జీవితం ఉన్నంతవరకు పార్టీ కార్యకర్త సేవలను మర్చిపోనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు అంచలంచలుగా ఎదుగుతారని పేర్కొన్నారు. సమయానం పాటిస్తే త్వరలోనే వారికి మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ఎవరు అధైర్యపడవద్దని సూచించారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటన్నింటిని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మనం చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్తేనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని అన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి అవకాశాలు

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

పార్టీ కోసం పనిచేసే వారికే రానున్న ఎన్నికలలో , ఇతర పదవులలో అవకాశాలు లభిస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ, శంకర్ నాయక్ అన్నారు. కార్యక్రమాలు జరిగినప్పుడు ఫోటోలకు ఫోజులు ఇచ్చే నాయకులు అవసరం లేదని, వారి స్థానంలో త్వరలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని అన్నారు. పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ పటిష్టత దేయంగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పి పేదలను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సన్న బియ్యం పథకం ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇకనైనా పార్టీ శ్రేణులు పార్టీ పటిష్టత కోసం నిబద్ధతగా పనిచేయాలని కోరారు. మరో పరిశీలకుడు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు జూకూరి రమేష్, అంకతి సత్యం, మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, పలువురు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట మండలం, తూకివాకం పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్

### సచివాలయం సిబ్బంది ఛన్లు క్రమం తప్పకుండా ప్రతి నెల లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

గురువారం ఉదయం రేణిగుంట మండలం, తూకివాకం పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,61,230 మంది ఫించన్ దారులకు సుమారు 111.84 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఎంతగానో ఆసరాగా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తుకివాకం గ్రామ పంచాయితీ నందు విశ్వనాథరెడ్డి వృద్ధాప్య పెన్షన్ రూ.4000, విభిన్న ప్రతిభావంతులు అయిన గంగాధరం, మునెమ్మ ,

మునికుమార్ వారికి రూ.6000, వితంతు పెన్షన్ కింద రాధమ్మ, మహా లక్ష్మమ్మ రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ ట్రైనీ కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు తమ జీవనోపాధికి ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలోఎంపిడిఓ విష్ణు చిరంజీవి, తాసిల్దారు సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# పెహల్గావ్ చర్యను ఖండిస్తూ క్యాండిల్ ర్యాలీ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 మే 2025**

పెహల్ గావ్ లోని బైసరీన్ వ్యాలీలో పర్యటిస్తున్న సందర్శకులపై దాడిచేసి కాల్పులు జరిపి 26 మందిని చంపడం కొంత మందిని గాయ పరచడం దారుణమని, పిరికి పంద, హేయమైన చర్య అని అట్టి దాడిని ఖండిస్తూ మణికొండ పరిధిలోని ల్యాంకో హిల్స్ నుండి మర్రి చెట్టు కూడలి వరకు భారత్ మాతకి జై, టెర్రరిజం నశించాలి, దూద్ మాంగేతో ఖీర్ దేంగే కాశ్మీర్ మాంగేతో చీర్ దేంగే లాంటి నినాదాలతో బుధవారం రోజున పాదయాత్ర క్యాండిల్ లైట్ ర్యాలీ నిర్వహించడం జరిగినది, ఇందులో హ్యూమన్ రైట్స్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు శరద్ సింగ్ ఠాకూర్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ కర్ణాటపు, తెలంగాణ రియల్ ఎస్టేట్ సఫ్ఫరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లూరు శ్రీనివాస్, చైర్మన్ బండ రాంరెడ్డి, ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి ఉపేంద్రనాథ్ రెడ్డి, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, విశ్వగురు ట్రస్టు వేణుగోపాల్, టీచర్స్ ఫెడరేషన్ విజయ్ సింగ్, అమిత్ భరద్వాజ్, గ్రేటర్ అల్లకాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో పాటు స్థానికులు, దేశ ప్రేమికులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం కావించినారు.

# ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ అగస్తీశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు




తిరుపతి, నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఇందులో భాగంగా ఉదయం 7.30 నుండి 9 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై అగస్తీశ్వరస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ప్రతిరోజూ ఉదయం 10 నుండి 11 గంటల మధ్య స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ప్రతి రోజు రాత్రి 7.30 గంటలకు స్వామివారు వాహనసేవపై విహరించనున్నారు.

మే 2వ తేదీ సింహ వాహనం, మే 3న హంస వాహనం, మే 4న శేషవాహనం, మే 5న నంది వాహనం, మే 6న గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. మే 7న రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మే 8న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం, అనంతరం అశ్వవాహన సేవ జరుగనున్నాయి. రూ.500/- చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం, అన్నప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు.



మే 9న ఉదయం 9 గంటలకు శ్రీ నటరాజస్వామివారికి అభిషేకం, వీధి ఉత్సవం జరుగనుంది. రాత్రి 7 గంటలకు రావణేశ్వర వాహనంపై అగస్తీశ్వరస్వామి దర్శనమిస్తారు.

మే10న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కైలాసకోనలో త్రిశూలస్నానం ఘనంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ కోలాటం, ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయ చరిత్ర :

ఆలయ చరిత్రను పరిశీలిస్తే నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ శ్రీ అగస్తీశ్వరస్వామివారు స్వయంభువుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా బాణపట్టమును అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ఠ చేసి పూజించినందువల్ల స్వామివారికి అగస్తీశ్వరస్వామి అని పేరు వచ్చినట్లు తెలుస్తోంది.

# కార్మికుల గురించి ఆలోచించే పార్టీ వైస్సార్ కాంగ్రెస్

-ఈ ఎస్ ఐ ఆసుపత్రిని వందకోట్ల నిధులతో అభివృద్ధి చేశా

-సౌకర్యాల కల్పనకు ప్రస్తుత ప్రభుత్వం శ్రద్ధ చూపించాలి

-అందరి ఆశీస్సులతో మళ్ళీ అధికారంలోకి వైసిపి : మాజీ ఎంపీ భరత్

రాజమహేంద్రవరం, మే 1: కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. కార్మిక శక్తి లేనిదే దేశాభివృద్ధి లేదన్నారు. మేడే సందర్భంగా భరత్ రామ్ నేతృత్వంలో ట్రేడ్ యూనియన్ నాయకుడు వాసంశెట్టి గంగాధరరావు, సప్పా ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థానిక కోటగుమ్మం సెంటర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి డీలక్స్ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

తొలుత డా వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు చెప్పినట్లు పార్టీ పేరులోనే శ్రామిక ఇమిడి ఉన్న పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేసారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రెండున్నరేళ్లు కరోనాతో పోయిందని, మిగిలిన రెండున్నరేళ్లు జగనన్న సహకారంతో చేయదగిన రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసానని అన్నారు. అందులో భాగంగా ఒకప్పుడు వర్షం వస్తే వైద్యానికి కూడా వీలులేని పరిస్థితుల్లో లేని ఈ ఎస్ ఐ ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి వందకోట్లతో వందపడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామని భరత్ అన్నారు. అయితే అక్కడ సౌకర్యాల కల్పన, సిబ్బంది నియామకం వంటి విషయాల్లో ప్రస్తుత ప్రభుత్వం దృష్టిపెట్టాలని ఆయన కోరారు. ఏదో విమర్శించడం కోసమో మరోదానికోసమో కుకుండా గత జగనన్న ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. మీ అందరి ఆశీస్సులతో మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తుందని, జగనన్న సీఎం అవుతారని భరత్ ధీమా వ్యక్తంచేశారు.

# ఆర్థికంగా మహిళలకు అండగా ఉండేందుకే...

**ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం**

**నాలుగు గ్రామాల చిరకాల వాంఛను తీర్చిన ప్రభుత్వ విప్ రాములపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సును ప్రారంభించిన లక్ష్మణ్ కుమార్**



పెగడపల్లి ధర్మపురి ఆర్థికంగా మహిళలకు అండగా ఉండేందుకే తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాములపల్లి, నంచర్ల, దీకొండ, వెంగలాయిపేట గ్రామాల నుండి పెగడపల్లి మోడల్ స్కూల్ వరకు వెళ్లే ఆర్టీసీ బస్సును జగిత్యాల డిపో ఆర్టీసీ అధికారులు, పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. రాములపల్లి, నంచర్ల, దీకొండ, వెంగలాయిపేట గ్రామాల నుండి జగిత్యాలకు వెళ్లడానికి కొన్ని సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేకపోవడంతో బస్సు సౌకర్యం కల్పించాలని ఈ నాలుగు గ్రామాల ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకురాగా, ప్రభుత్వ విప్ ప్రత్యేక చొరవ చూపించి ఈ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జగిత్యాల డిపో ఆర్టీసీ అధికారులు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును గురువారం విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మండల నాయకులు, అధికారులతో కలసి స్వయంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడి, నాలుగు గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అనంతరం లక్ష్మం కుమార్ మాట్లాడుతూ...

ముందుగా అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, జగిత్యాల నుండి రాములపల్లి, నంచర్ల, దీకొండ, వెంగళాయిపేట, పెగడపల్లి గ్రామాల వరకు నడపనున్న నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పాలకులకు ఈ గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని విమర్శించారు. బస్సు సౌకర్యం కావాలని నా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో, టీజిఎస్ఆర్టిసి కరీంనగర్ రీజనల్ మేనేజర్ తో, జగిత్యాల డిపో మేనేజర్ తో మాట్లాడి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి, బస్సును ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ గ్రామాల ప్రజలు అందరూ ఈ బస్సును వినియోగించుకొని, ప్రయాణించాలని కోరారు.

రాములపల్లి గ్రామంలోని వీధులలో మురికి నీటి కాలువ లేక వర్షాలు కురిసే సమయంలో ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుందని మహిళలు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు తెలియజేయగా, వెంటనే లక్ష్మణ్ కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జగిత్యాల డిపో మేనేజర్ కల్పన, ఎంఎఫ్ కవిత, పెగడపల్లి మండల ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, నందగిరి పిఎసిఎస్ చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, అమిరిశెట్టి మల్లారెడ్డి, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, దీకొండ మహేందర్, నీరటి రాజేందర్, కొత్త శ్రీనివాస్, నీరటి రాజ్ కుమార్, పుల్కం జలపతి, బుర్ర తిరుపతి గౌడ్, తౌటు గంగాధర్, తడగొండ తిరుపతి, కుంచె రాజేందర్, ఆర్టీసీ సిబ్బంది రవీందర్ రావు, పాష, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు :**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



గోదావరిఖని :సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమినీచినీదని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2025 నుండి 01-06-2025 వరకుకొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2025 నుండి 01-06-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (జీ )నుండి (ఫ్ ) మరియు 22 (2) (జీ) �c ( బి), c 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో ఎచీ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది ×01-05-2025 ఉదయం 6:00 నుండి 01-06- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# ప్రధాని పర్యటనపై కోటి ఆశలు

విజయవాడ, మే 1 అమరావతి రాజధాని పునర్నిర్మాణానికి సంబంధించి కీలక ఘట్టం ప్రారంభం కానుంది. మే 2న ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అయితే అమరావతి రాజధానికి సంబంధించి ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి సరైన సాయం అందుతూ వస్తోంది. బడ్జెట్లో నిధుల కేటాయింపు తో పాటు కీలక ప్రాజెక్టులను సైతం కేంద్రం మంజూరు చేసింది. అయితే ఇప్పుడు నేరుగా మోదీ అమరావతిలో అడుగుపెడుతుండడంతో.. భారీ వరాలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నుంచి ప్రధానికి వినతులు అందినట్లు సమాచారం. ప్రధాని అమరావతి వేదికగా కీలక ప్రకటన చేస్తారని అంచనాలు కూడా ఉన్నాయి. అయితే గత అనుభవాల దృష్ట్యా.. అమరావతికి నిధులు ఇస్తారా? లేకుంటే వేరే రూపంలో సాయం ప్రకటిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. 2017లో అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ప్రధాని నరేంద్ర మోడీ ఆ సమయంలో తెలంగాణ సీఎం కేసీఆర్ సైతం హాజరయ్యారు. అప్పట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ భారీ వరాలు ప్రకటిస్తారని అంతా భావించారు. నిధులు ప్రకటిస్తారని కూడా అంచనా వేశారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. పవిత్ర నదుల నుంచి తెచ్చిన నీరు, మట్టితో సరిపెట్టారు. అటు తరువాత విపక్షాల నుంచి సటైర్స్ వినిపించాయి. విపక్ష నేతలు ప్రధాని తీరును తప్పుపట్టారు. 2018లో ఎన్డీఏ నుంచి చంద్రబాబు బయటకు వచ్చిన సమయంలో సైతం దీనిపై మాట్లాడారు. మరోసారి అటువంటి పరిస్థితి ఉండదని.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ సమయంలో కేంద్రం ప్రత్యేక నిధులు ప్రకటిస్తుందని ఎక్కువమంది ఆశాభావంతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ శంకుస్థాపనకు సమయం ఆసన్నమవుతోంది. ప్రధాని పర్యటన కోసం ఏపీ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. స్వాగత ఏర్పాట్ల నుంచి బహిరంగ సభ కోసం ప్రత్యేకంగా నిర్ణయాలు తీసుకుంటుంది. లక్షలాదిమందితో సభ ఏర్పాటుకు కసరత్తు కొనసాగుతోంది. ఇదే సమయంలో ప్రధాని అమరావతి కేంద్రంగా చేసే ప్రసంగం పై ఆసక్తి నెలకొంది. తప్పకుండా వరాలు ప్రకటిస్తారన్న నమ్మకం ఏపీ ప్రజల్లో ఉంది. అయితే అమరావతికి ప్రధాని నరేంద్ర మోడీ రావడం ఇది రెండోసారి. అయితే రెండోసారి శంకుస్థాపనకు ప్రధాని రావడం ఏపీ బీజేపీ( నేతల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సీఎం చంద్రబాబు ప్రత్యేక విన్నపం మేరకు మోడీ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. అయితే ప్రధాని వస్తున్నందున పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసేలా కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ఏపీకి అమరావతి రాజధానిగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా మారడంతో.. ఇతోధి కంగా సాయం చేయాలని ప్రధాని మోడీకి ఎప్పటికీ చంద్రబాబు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రధాని మోడీ సైతం అమరావతి కోసం భారీ వరం ప్రకటించే అవకాశం ఉందనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో సాగుతోంది. అయితే మోడీ గతం మాదిరిగా చేతులెత్తేస్తారా? లేకుంటే సాయం ప్రకటిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# ఆ నేతలు ఇద్దరు ఆల్ హ్యాపీసేనా...

విశాఖపట్టణం, మే 1,మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య రేగిన వివాదాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మలుపు తిప్పారు. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కూటమి పార్టీలోని ఇద్దరు నేతలతో సమావేశమయ్యారు. వారిద్దరితో అసలేం మాట్లాడారో..? ఎలా సర్ది చెప్పారో కానీ, రెండు రోజుల క్రితం చిర్రుబుర్రులాడిన గంటా.. ఎమ్మెల్యే విష్ణుతో చేతులు కలిపారు. దీంతో ఆ ఇద్దరి మధ్య చెలరేగిన వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని చర్చ జరుగుతోంది. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజు తొలి సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో రఘురామతోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ సభ్యులుగా ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం విశాఖ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇది జరిగిన రెండు రోజులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ ఎంట్రీతో ఆ ఇద్దరి మధ్య గొడవకు శుభం కార్డు పడిందని అంతా చెబుతున్నారు. కూటమిలో ఉంటూ విపక్షంలా వ్యవహరించడం సరికాదన్న రీతిలో ఇద్దరూ ఇప్పుడు ఒక్కటైపోయారంట. పార్టీలు వేరైనా కూటమిలో కలిసికట్టుగా ఉంటూ విశాఖ అభివృద్ధి కోసం పాటుపడాలని ఇద్దరు సీనియర్ నేతలు కోరుకుంటున్నారని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. విశాఖ ఫిల్మ్ నగర్ భూముల లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గంటాకు తెలియకుండా బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం పంపడం వివాదానికి దారితీసింది. ఈ అంశంపై విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సందర్భంగా కలుసుకున్న విష్ణు, గంటా.. ఫిల్మ్ నగర్ లీజుల విషయంపై బహిరంగంగా వాదులాడుకున్నారు. ఈ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్షమాపణ చెప్పినా, గంటా తీవ్ర మనస్థాపంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. విశాఖ ఫిలింనగర్ క్లబ్ కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమికి సంబంధించి కలెక్టర్ ను కలిసి విష్ణుకుమార్ రాజు లేఖ ఇవ్వడంపై గంటా మండిపడ్డారట. తన సంతకం లేకుండా తన నియోజకవర్గానికి సంబంధించిన అంశంపై కలెక్టర్ కు లేఖ ఎలా ఇస్తారంటూ విష్ణుపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారట. దీనిపై విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ?ఫిల్మ్ క్లబ్ కు కేటాయించిన భూమి అలాట్ మెంట్ లెటర్లో 33 ఏళ్లు అనేది మిస్సయ్యిందని? దీనిపై కరెక్షన్ చేయడానికే కలెక్టర్ ని కలిసి లేఖ ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంతకం తీసుకుని కలెక్టర్ కి ఇవ్వాలని..అలా జరక్కపోవడంతో గంటాకు విష్ణు సారీ కూడా చెప్పారట. దీంతో ఇద్ధరి మధ్య తలెత్తిన విబేధాలు, రఘురామ ఎంట్రీతో సద్దుమణిగినట్టేనని అంటున్నారు. విష్ణు వర్సెస్ గంటా మధ్య గొడవలు ఇప్పటివి కావని..ఎప్పటినుంచో ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోందన్న చర్చ విశాఖ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. ఎందుకంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే. దాన్ని ఆయన కంచుకోటగా మార్చుకున్నారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ-బీజేపీ అభ్యర్థిగా రాజు గెలుపొందారు. ఆనాటి నుంచి నియోజకవర్గంలో ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయట. 2019లో అదే నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజు, టీడీపీ నుంచి గంటా, వైసీపీ నుంచి కేకేరాజు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గంటా విజయం సాధించారు. ఆ తర్వాత గంటా, రాజుకు మధ్య మాటలయుద్ధం తారస్థాయిలో ఉండేదట. ఒకరినొకరు ముఖం చూసుకోని స్థాయికి వెళ్లిపోయాయని వారి సన్నిహితుల మధ్య టాక్ విన్పిస్తోంది. అయితే, నిన్నటి వరకు కయ్యానికి కాలుదువ్విన ఇద్దరు నేతలు..ఇప్పుడు ఆల్ హ్యాపీస్ అంటూ చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నా, లోలోపల మాత్రం మంట రగులుతూనే ఉంటుందని ఆ నియోజకవర్గం నేతలు మాత్రం గుసగుసలాడుకుంటున్నారట. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో..ఇలాగే కలిసిమెలిసి ఉంటారా లేక మళ్లీ రోడ్డెక్కి రచ్చ చేస్తారా అనేది చూడాలి.

# ఐదేళ్ల పాటు పోరాటం...

అమరావతి, మే 1, అమరావతి రాజధాని నిర్మాణానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. మే 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి పనులు వేగవంతం కానున్నాయి. గత అనుభవాల దృష్ట్యా అమరావతి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు సీఎం చంద్రబాబు. అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరనున్నారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ప్రతిపాదనలు తయారుచేసి కేంద్రానికి నివేదించనున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని శాశ్వతం చేయాలని చూస్తున్నారు చంద్రబాబు. ఇదే విషయాన్ని చంద్రబాబు అమరావతి రైతులకు స్పష్టం చేశారు. ఎటువంటి అపోహలు వద్దని.. మీ భవిష్యత్తుకు నేను అండగా ఉంటాను అని.. అందుకు తగ్గట్టు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటానని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. రాజధాని రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో అందరి ఆమోదంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు నాటి సీఎం చంద్రబాబు. దాదాపు 33 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా అమరావతి రాజధానికి ఇచ్చారు. 2017 లో ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పనులు ప్రారంభించింది టిడిపి సర్కార్. కానీ అప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నిధుల సమీకరణ, నిర్మాణాల విషయంలో ఇప్పటిలా సహకారం కేంద్రం నుంచి లభించలేదు. అదే సమయంలో రాజకీయంగా కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండేది. ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తెచ్చి చంద్రబాబును డిఫెన్స్ లో పెట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అలా 2018లో కేంద్రాన్ని విభేదించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు చంద్రబాబు. 2019 ఎన్నికల్లో మూల్యం చెల్లించుకున్నారు. బిజెపిని విభేదించి ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని పూర్తిగా నిర్వీర్యం అయింది. జగన్ సర్కార్ మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. అప్పటినుంచి అమరావతి రైతులు పోరాట బాట పట్టారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అమరావతి టు తిరుపతి, అమరావతి టు అరసవెల్లి పేరిట అమరావతి రైతులు యాత్ర చేపట్టారు. ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు దేవుడి ప్రాపకం కోసం కూడా పరితపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే అమరావతి పై రైతులు ఆశలు వదులుకున్నారు.

అటు అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు తెరపైకి తెచ్చి అమరావతిని నిర్వీర్యం చేశారు. కానీ పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం సైలెంట్ గా ఉండిపోయింది.

రాజకీయ కారణాలతో కనీసం స్పందించలేదు. దీంతో అమరావతి రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అందుకు తగ్గట్టుగానే కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్రం సైతం గతం కంటే భిన్నంగా సాయం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తోంది. కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించాలని టిడిపి ఒత్తిడి చేస్తోంది. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి కేంద్రానికి నివేదించనున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని పదిలం చేయాలని చంద్రబాబు మాస్టర్ ప్లాన్ వేశారు. అదే విషయాన్ని అమరావతి రైతులకు చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకోవైపు అదనపు భూముల సేకరణకు సంబంధించి కూడా ఎటువంటి అపోహలు వద్దని.. అన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు చెప్పడం విశేషం.

# ఐరన్ స్క్రాప్ తో మోడీ విగ్రహం

విజయవాడ, మే 1,ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రభాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. మే 2న పునర్నిర్మాణ పనులకు మోదీ శంఖుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని సభ వేదిక వద్దకు వెళ్లే సమయంలో ఆయన ప్రత్యేక విగ్రహాన్ని తిలికించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఆటో మొబైల్ స్క్రాప్తో చేసిన మోదీ విగ్రహంతో పాటు వెలకమ్ అమరావతి లెటర్స్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఒక స్టాండ్ ఏర్పాటు చేశారు.తెనాలికి చెందిన సూర్య శిల్ప శాల శిల్పులు కాటూరి వెంకటేశ్వరావు ఆయన తనయులు రవిచంద్ర, సూర్య కుమార్ మోడ్రన్ ఆర్ట్ లో నిష్ణాతులు. ఇప్పటికే ఎన్నో రకాల విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన మోడీ విగ్రహం కూడా ఉంది. ఆటో మొబైల్ రంగంలో ఉపయోగించే నట్టులు, బొల్టుల సాయంతో ఎత్తైన విగ్రహాలు తయారు చేశారు. ప్రముఖుల విగ్రహాలతో పాటు బైసన్, జీపు, సింహం, సైకిల్ వంటి వస్తువులను స్క్రాప్ తో తయారు చేశారు. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ అమరావతి వస్తున్న సందర్భంగా లక్షలు ఖర్చు చేసి అనేక విగ్రహాలను తయారు చేశామని వాటిన సభ వద్ద ప్రదర్శనగా ఉంచేందుకు అనుమతి తీసుకున్నట్లు వెంకటేశ్వరావు తెలిపారు.సభ వద్ద మోదీ విగ్రహంతో పాటు ఎన్టీఆర్, బుద్ధుడు, సింహం, సైకిల్ తో పాటు తెలుగు దేశం పార్టీ సింబల్ ను కూడా ఐరన్ స్క్రాప్ తోనే తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. వీటితో పాటు అమరావతి పేరును కూడా తీగతో ఆకట్టుకునేలా రూపొందించారు. వీటన్నింటిని సభకు వచ్చే ప్రముఖులతో పాటు ఇతరులు తిలకించాలనేది తమ కోరిక అని శిల్పి రవిచంద్ర తెలిపారు. తెనాలి ప్రాంతం శిల్పకళకు పెట్టిందిపేరని గతంలోనూ అనేక అవార్డులు పొందినట్లు శిల్పులు తెలిపారు. మోడీ తో పాటు ఇతరలు విగ్రహాలను ఆకట్టుకునేలా రూపొందించిన శిల్పులను పలువురు అభినందిస్తున్నారు.

# వయో వృద్ధులకు డిజిటల్ కార్డ్

తిరుపతి, మే 1, సీనియర్ సిటిజన్ డిజిటల్ కార్డును పొందడానికి 60 ఏళ్లు నిండిన పురుషులు మరియు 58 ఏళ్ళు నిండిన మహిళలు అర్హులు. ఈ డిజిటల్ కార్డులపై ఆ వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ మరియు అత్యవసర సంప్రదింపు నెంబర్లు కూడా ఉంటాయి. ఈ డిజిటల్ కార్డుల కోసం అర్హులైన వయోవృద్ధులు సచివాలయం కు వెళ్లి పాస్పోర్ట్ ఫోటో, ఆధార్, కుల ధ్రువ పత్రం, బ్యాంకు ఖాతాతో రూ.40 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ డిజిటల్ కార్డు పొందిన వాళ్లు ప్రభుత్వ పథకాలలో రాయితీ అలాగే రవాణా సౌకర్యాలు, బ్యాంకింగ్ ప్రయోజనాలను పొందగలుగుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం వయోవృద్ధులను దృష్టిలో పెట్టుకొని వాళ్లకు అనేక సౌకర్యాలను కలిగించేందుకు ముందుకు అడుగులు వేస్తుంది. తాజాగా కూటమి ప్రభుత్వం ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ మరియు వార్డు సచివాలయాల ద్వారా వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ కార్డులను డిజిటల్ రూపంలో అందించేందుకు అన్ని పనులను ప్రారంభించింది. ఈ డిజిటల్ గుర్తింపు కార్డు 60 ఏళ్ళు నిండిన పురుషులకు మరియు 58 ఏళ్లు నిండిన మహిళలకు ప్రభుత్వం జారీ చేస్తుంది. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో అనేక రకాల సేవలను పొందడానికి వయోవృద్ధులకు ఈ కార్డు చాలా ఉపయోగపడుతుంది. సీనియర్ సిటిజనులకు ఇది ఒక గుర్తింపు పత్రం గా మాత్రమే కాకుండా ఈ కార్డులో అనేక ముఖ్యమైన సమాచారం కూడా ఉంటుంది. ఈ డిజిటల్ కార్డుపై ఆ వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ తో పాటు వాళ్ళు అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు కూడా ప్రత్యేకంగా పొందుపరచడం జరిగింది. డిజిటల్ కార్డు పై ఉన్న ఈ వివరాలు వారికి ఏదైనా ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడిన సందర్భంలో వచ్చిన సహాయం అందించడానికి చాలా ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. అర్హులైన వయోవృద్ధులు ఈ డిజిటల్ కార్డును పొందడం చాలా సులభం. వాళ్లు తమ పాస్పోర్ట్ సైజు ఫోటోతో పాటు ఆధార్ కార్డు అలాగే బ్యాంకు ఖాతా వివరాలు మరియు కుల ధ్రువపత్రం వంటివి తీసుకొని వెళ్లి తమకు సమీపంలో ఉన్న గ్రామా లేదా వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్డు పొందడానికి నామమాత్రపు రుసుము రూ.40 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే మీ ఆధార్ కార్డుతో అనుసంధానం అయ్యి ఉన్న మొబైల్ ఫోన్ కూడా తీసుకొని వెళ్ళాలి. ఈ పత్రాలన్నీ తీసుకొని వెళ్తే మీకు కేవలం 10 నిమిషాలలో ప్రక్రియ పూర్తి అవుతుంది.

# వైసీపీ ఖేల్ ఖతమ్... దుకాణ్ బందేనా



గుంటూరు, మే1, ఏపీలో ఒక్కొక్కటిగా మున్సిపల్ కార్పొరేషన్లన్నీ కూటమి ఖాతాలోకి చేరుతున్నాయి. వైసీపీ కైవసం చేసుకున్న మేయర్ పీఠాలన్నింటిని కూటమి దక్కించేందుకు వ్యూహాలకు పదును పెడుతోంది. కొద్ది రోజుల క్రితం విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న కూటమి..తాజాగా గుంటూరు నగరపాలక సంస్థను కైవసం చేసుకుంది. ఈ రెండింటితో పాటు ఇప్పటికే నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, ఏలూరు, జగ్గయ్యపేట, విజయవాడ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వైసీపీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లంతా టీడీపీ-జనసేన- బీజేపీలో చేరుతుండటంతో మెజారిటీ కోల్పోయిన ఆయా స్థానిక సంస్థల్లో వైసీపీ అధికారం కోల్పోతోంది. వైసీపీలో అసంతృప్తితో రగిలిపోతున్న కార్పొరేటర్లు, వ్యాపార అవసరాలకోసం కొందరు, తమ డివిజన్లలో అభివృద్ధి పనులు చేయించుకోడానికి కొందరు, వచ్చే కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటి నుంచే సీటు రిజర్వేషన్కు కొందరు..ఇలా ఎవరికి వారు తమ తమ అవసరాల కోసం పార్టీలు మారారు. దీంతో వైసీపీకి మెజార్టీ తగ్గిపోవడంతో కూటమి నేతలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి వారిని ఓడిస్తున్నారు. విజయవాడ తప్పించి మిగతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూటమి అధికారం సొంతం చేసుకుంది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో కూడా త్వరలో అవిశ్వాసం పెట్టే అవకాశం ఉందన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది. రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని ఆ పార్టీ కార్పొరేటర్లు అంటున్నారట. ఆయా మున్సిపాలిటీల్లో ఛైర్మన్లు, కార్పొరేషన్లలో మేయర్లు వైసీపీకి అనుకూలంగా పనిచేశారే తప్ప ప్రజాప్రతినిధులుగా పనిచేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వార్డుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని పలుమార్లు వినతులు ఇచ్చినా మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు పట్టించుకోలేదని..దాంతో ప్రజల దృష్టిలో తాము చులకనైపోయినట్లు వైసీపీ కార్పొరేటర్లు వాపోతున్నారట. ఇలాంటి పరిస్థితుల్లో సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోవడంతో ఏ జిల్లాలోనూ కనీస మెజార్టీ లేకపోవడంతో కూటమికి అన్ని విధాలుగా పైచేయి లభించింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రహదారులు, మంచినీటి సమస్య, డ్రైనేజి ఇతర మౌలిక సదుపాయాలు వంటి సమస్యలన్నింటినీ పరిష్కరించే ప్రయత్నం చేయడంతో ప్రజల్లో సానుకూలత పెరిగిందని టాక్. వైసీపీ అధికారం కోల్పోవడంతో వైసీపీ మేయర్లంతా ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారట. అప్పటికే అసంతృప్తితో ఉన్న కార్పొరేటర్లను కూటమి పార్టీలు ఆహ్వానించాయి. దీంతో ఎవరి అవసరం కోసం వారు ఆయా పార్టీల్లో చేరిపోయారు. మెజార్టీ పెరిగిన కూటమి పార్టీలు ఆయా కార్పొరేషన్లలో మేయర్లపై అవిశ్వాసం పెట్టించారు. వైసీపీ ఓడిపోవడంతో ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లన్నీ కూటమి పార్టీల చేతుల్లోకి వెళ్లిపోయాయి. వారం-పది రోజుల వ్యవధిలోనే వైసీపీకి చెందిన ఉఎంఅ, గుంటూరు కార్పొరేషన్ మేయర్ పీఠాలు కూటమిఖాతాలోకి చేరిపోయాయి. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్లో వైసీపీకి చెందిన మేయర్ గొలగాని హరివెంకట కుమారిపై ఏప్రిల్ 19న ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం 111 మంది సభ్యులు కలిగిన కౌన్సిల్లో కూటమికి 2/3 వంతు ఆధిక్యం దక్కడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గి మేయర్ పదవీచ్యుతులయ్యారు. మేయర్ ఎన్నికను వైసీపీ బహిష్కరించడంతో ఉఎంఅ మేయర్ గా కూటమి అభ్యర్థి పిలా శ్రీనివాస్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో రాష్ట్రంలోనే అతి పెద్ద కార్పొరేషన్ ఇప్పుడు కూటమి ఖాతాలోకి చేరింది. ఇదిలా ఉంటే ఇక గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కూడా కూటమి ఖాతాలో చేరింది. గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. దాంతో గుంటూరు మేయర్గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర గెలుపొందరు. నిన్నటి వరకు ఏ పార్టీ అభ్యర్థి కూడా పోటీ చేయకపోవడంతో అంతా ఏకగ్రీవం అనుకున్నారు. అయితే సోమవారం ఉదయం వైసీపీ నుంచి అచ్చాల వెంకటరెడ్డి పోటిలో నిలిచారు. దీంతో ఎన్నిక జరగ్గా. కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు. ఏపీలోని వైసీపీ మేయర్ పీఠాలన్నీ కూటమిలోకి వచ్చి చేరుతుండడంతో..ఆయా కార్పొరేషన్లలో విపక్ష వైసీపీ పని అయిపోయిందన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. రాబోయే మరిన్ని మేయర్ పీఠాలను తనలో కలిపేసుకునేందుకు కూటమి పావులు కదుపుతుందన్న చర్చ జరుగుతోంది. ఒక్కో కార్పొరేషన్ చేజారిపోతుండడంతో..వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇక రాబోయే కాలమంతా గడ్డుకాలమే ఎదురుకానుందన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది. కూటమి పవర్ ను తట్టుకోవడం అంత సులభమైన పనికాదని..అందుకు జగన్ చాలా కసరత్తు చేయాల్సి ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# భూభారతి భేటీలో పెట్రోల్ పోసుకున్న రైతు

సూర్యాపేటచింతలపాలెం మండలంలో భూభారతి సమావేశం జరుగుతుండగా తన భూమిని వేరే వ్యక్తులకి పట్టా చేస్తున్నారని ఆవేదనతో రెవెన్యూ అధికారుల ముందు పెట్రోల్ పోసుకున్న నాగరాజు అనే రైతు.....రైతు నాగరాజు మాట్లాడుతూ... తన తాత పేరుతో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు దొండపాడు శివారిలో 187, సర్వే నెంబర్ లో ఉన్న తన భూమిని ఏడెకరాలు.. 290 లో 5 ఎకరాలు కొనుగోలు చేయగా.. పాత పానీలో కానీ, రికార్డులలో అన్నిట్లో కూడా తమ పేరే ఉందని కానీ అక్రమార్కులకు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తూ తన భూమిని వారికి ఇవ్వకుండా ఏరో వారికి రాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు... అంతేకాకుండా భూమిని కూడా కబ్జా చేయడం జరిగిందని తెలిపారు... ఎన్నిసార్లు ఆఫీస్ చుట్టూ తిరిగినా గాని ఎవరూ పట్టించుకోవడంలేదని.. ఇటీవల తమ భూమి కబ్జాకు గురైందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా గాని స్పందించకపోవడంతో నేడు భూభారతి సమావేశంలో తనకు న్యాయం జరగాలంటూ ఆత్మహత్యాయత్నం చేశారని తెలిపారు..

# బాలరాజు విశ్వరూపం

ఏలూరు, మే 1,ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా చెప్పుకునే ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్న నియోజకవర్గం పోలవరం. 2024 ఎన్నికల్లో ఊహించని విధంగా ఇక్కడ జనసేన జెండా ఎగిరింది. సరైన క్యాడర్ లేకపోయినా.. నడిపించే నాయకులు లేకున్నా? కూటమి వేవ్‌లో, టిడిపి సహకారంతో జనసేన తరపున గెలిచారు చిర్రి బాలరాజు. ఎన్నికలకు అవసరమైన నిధులు సమకూరే వరకు, ఫలితాలు వచ్చే వరకు అందరితో సఖ్యతగా ఉన్నట్టు వ్యవహరించిన బాలరాజు గెలిచాక మాత్రం విశ్వరూపం ప్రదర్శిస్తున్నారట. సొంతగా జట్టును పెట్టుకుని ప్రతి పనికీ పర్సంటేజ్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. రాజకీయ దూరాలోచనతో కాకుండా?. దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకొవాలన్న తపన ఆయనలో కనిపిస్తోందని చెప్పుకుంటున్నారు స్థానికంగా. మద్యం షాపుల నుంచి ఇసుక అక్రమ రవాణా వరకు.. పోలవరం నిర్వాసితులకు పరిహారం అందించడం నుంచి అభివృద్ధి పనుల్లో పర్సంటేజీలదాకా?అన్నింట్లోనూ తన వాటా తనకు చేరేలా ఎమ్మెల్యే జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా పోలవరం నియోకవర్గంలో విలీనమైన వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఎమ్మెల్యే అనుచరగణం హంగామా ఎక్కువైనట్టు తెలుస్తోంది.పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నష్టపరిహారం మీద కన్నేశారట కుక్కునూరు మండలంలోని ఎమ్మెల్యే మనుషులు. బిల్లులు చెల్లించాలన్నా, నష్టపరిహారం అకౌంట్లో జమకావాలన్నా తమకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందేనని తెగేసి చెబుతున్నట్టు సమాచారం. అవగాహన కుదరడంతో? అధికార యంత్రాంగం సైతం అక్కడ మండల స్థాయి నాయకుల మాటకే ప్రాధాన్యం ఇస్తోందని, నష్టపరిహారం అకౌంట్లలో పడాలంటే ముందు ఫలానా వాళ్ళని కలవమని సూచిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. విలీన మండలాలతోపాటు నియోజకవర్గంలోని మిగతా చోట్ల ఇదే తంతు కొనసాగుతున్న సమయంలోనే?పోలవరం నిర్వాసితులను దళారులు దోచేస్తున్నారంటూ ఎమ్మెల్యే మాట్లాడ్డం కామెడీగా ఉందంటూ తెలుగుదేశం నేతలే చెవులు కొరుక్కుంటున్నారట. తమకి దక్కాల్సిన సీటును పొత్తులో త్యాగం చేసి దగ్గరుండి గెలిపిస్తే.. చివరికి మమ్మల్నే దగ్గరికి రానివ్వడంలేదనేది మిగతా మండలాల టీడీపీ నాయకుల బాధగా తెలుస్తోంది. అవకాశం వచ్చింది బాగుపడటానికేగాని బాగోగులు తెలుసుకోడానికి కాదన్నట్టు ఎమ్మెల్యే అండ్ గ్యాంగ్ తయారయ్యారంటూ సీరియస్‌గా ఉన్నారట తెలుగు తమ్ముళ్లు. అధికారిక కార్యక్రమాల్లో కలిసి ఎమ్మెల్యేకి ఏదన్నా చెప్పుకుందామనుకుంటే? అసలు ఆహ్వానాలే అందట్లేదట. కలిసొచ్చిన అదృష్టాన్ని విచ్చలవిడిగా వాడేద్దామనుకుంటున్న జనసేన ఎమ్మెల్యే అండ్‌కో ఇప్పుడు టీడీపీ లీడర్స్‌ని పక్కకు నెట్టేసి? అధికార యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకుని కథ నడిపించేస్తున్నారట. ప్రాజెక్ట్ నిర్వాసితులకు చెందాల్సిన భూములను తక్కువ రేట్లకు లీజుకు తీసుకున్నవారి విషయంలో సెటిల్మెంట్లు చేయడం ఒక ఎత్తైతే.. ఎమ్మెల్యే అనుచరవర్గం చెప్పింది చెప్పినట్టు చేస్తున్న కొందరు అధికారులు? మేం నిండా మునిగిపోతున్నామని వాపోతున్నా పట్టించుకునేవారే లేరట. ఎవరన్నా కాదు కూడదని అంటే? బెదిరిస్తున్నట్టు సమాచారం.ఇటీవల ఎమ్మెల్యే అనుచరవర్గం జీలుగుమిల్లి ఇంఛార్జి ఎమ్మార్వోని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములను కొట్టేశారన్న ఫిర్యాదు అందింది. దానిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు చివరికి ఇన్చార్జి ఎమ్మార్వోని సస్పెండ్ చేశారు. దీంతో ఎమ్మెల్యే అనుచరుల ధనదాహానికి తామెక్కడ బలవుతామోనన్న టెన్షన్ పెరుగుతోందట అధికారుల్లో. మొత్తానికి పోలవరం జనసేన ఎమ్మెల్యే?. కలిసొచ్చిన అదృష్టాన్ని?.. బాగా? గట్టిగానే?. సద్వినియోగం చేసుకుంటున్నారన్న చర్చ నడుస్తోంది పోలవరంలో. నిత్యం జనంలో ఉండి మిగతా నేతలకు ఆదర్శంగా నిలబడండంటూ జనసేన అధినేత ఇచ్చిన పిలుపును పోలవరం నేతలు కాస్త తేడాగా అర్థం చేసుకున్నారంటూ సెటైర్స్ పడుతున్నాయి. ఏం డేరింగ్ బిజినెస్ గురూ? అంటూ ఎకసెక్కాలాడుతున్నా పట్టించుకునే స్థితిలో లేరట పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

# గోదావరి జిల్లాలపై కమలం గురి

భీమవరం, మే 1, ఇద్దరు సీనియర్ నేతలకు బిజెపి హైకమాండ్ ఇచ్చిన గుర్తింపు ఇది. ఇది భీమవరానికి ఒక గర్వకారణమైన రోజు అని అక్కడి ప్రజలు చెబుతున్నారు.గత కొన్నేళ్లలో భీమవరం ఆర్థికంగా చాలా ఉచ్చస్థితికి చేరుకుంది. అక్కడి రాజులు ఏం చెబితే అది ఢిల్లీ స్థాయిలో జరిగిపోవాల్సిందే. వాళ్ల పలుకుబడి ఆరేంజ్‌కు వెళ్ళిపోయింది. క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన కృష్ణంరాజు బిజెపి నుంచి ఎంపీగా కేంద్రమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలోనే భీమవరం రాజులు బిజెపికి దగ్గరయ్యారు. కృష్ణంరాజు తమ్ముడు కొడుకు ప్రభాస్ బాహుబలితో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాక ప్రధాని మోదీ ఆయనను పిలిచి మరీ అభినందించారు. భీమవరం ప్రాంత రాజుల పలుకుబడి గుర్తించిన ప్రధాని మోదీ ఎలాగైనా ఆంధ్రప్రదేశ్‌లో బలపడాలని చూస్తున్న బిజెపికి క్షత్రియ సామాజిక వర్గాన్ని ఒక అవకాశంగా చూపించారు అంటారు.ఏపీలో బలమైన చౌదరి, రెడ్డి, కాపు సామాజిక వర్గాలు పార్టీలపరంగా విడిపోయి ఉన్నాయి. వారిలాగే అర్థికంగా రాజకీయంగా పలుకుబడి ఉన్న క్షత్రియ సామాజిక వర్గాన్ని బీజేపీ వైపు ఆకర్షించే పనిలో కమలనాథులు పావులు కదిపారు. అందుకే భీమవరం రాజులు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని భీమవరంలో ప్రతిష్టిస్తే ఏకంగా ప్రధాని మోదీనే ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. తర్వాత 2024 ఎన్నికలు వచ్చేసరికి కావాలని కూటమిలో పట్టుబట్టి మరీ నర్సాపురం ఎంపీ సీటును సాధించుకున్నారు. అక్కడ నుంచి క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస వర్మను పోటీలో నిలబెట్టి గెలిపించి కేంద్రమంత్రిని చేశారుబిజెపికి అగ్రవర్ణాల పార్టీగా ఒక పేరు ఉంది. దాన్ని చెరిపేసుకోవడానికి అన్నట్టు బీసీ సామాజిక వర్గానికి చెందిన పాక సత్యనారాయణను హఠాత్తుగా ఎంపీని చేసింది బిజెపి. విజయసాయి రెడ్డి రాజీనామా చేశాక ఖాళీ అయిన స్థానాన్ని టిడిపి జనసేనతో పోటీ పడి మరీ దక్కించుకున్న బిజెపి పార్టీకి ఎప్పటి నుంచో కట్టుబడి ఉన్న వ్యక్తిగా పేరు ఉన్న పాకా సత్యనారాయణకు ఆ పదవి కట్టబెట్టింది. దీంతో ఒకే పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఎంపీ పదవులు ఇచ్చిన పార్టీగా భీమవరం పరిసర ప్రాంతాల్లో గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో బిజెపి ఉంది. అలాగే క్షత్రియ బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులకు కీలక పదవులు ఇచ్చామని ప్రచారం కూడా చేసుకుంటుంది. వీళ్ళ మాత్రమే కాదు కాపు సామాజిక వర్గానికి చెందిన సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని మరొక బలమైన సామాజిక వర్గాన్ని కూడా దగ్గర చేసుకునే ప్రయత్నంలో బిజెపి నేతలు తలమునకలై ఉన్నారు.ఈ లెక్కలన్నీ పక్కన పెడితే ఒకే పట్టణానికి చెందిన ఇద్దరు నేతలకు ఒకే పార్టీ ఎంపీ సీట్లు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. మరి ఆ ఇద్దరు కీలక నేతలు భీమవరానికి కేంద్రం నుంచి ఎలాంటి తాయిలాలు సాధించుకు వస్తారో చూడాలి.

# సీతారామచంద్రస్వామి ఆలయ ఈవో ఛాంబర్ ముందు మహిళ నిరసన

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవో ఛాంబర్ ఎదుట మహిళా ఉద్యోగిని బైఠాయించి నిరసనకు దిగింది. తనని ఉద్యోగంలోకి తీసుకోకుండా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న ఈవో అంటూ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కొంతకాలం క్రితం జరిగిన పొరపాటు వలన తాత్కాలికంగా తొలగించారుద. రెండు సంవత్సరాలు కావస్తున్న విధుల్లోకి తీసుకోకపోవడంతో నిరసనకు దిగినట్లు సమాచారం. రమాదేవికి మద్ధతుగా ఎమ్ ఆర్ పిఎస్, దళిత సంఘాలు నిరసన లో పోల్గొన్నాయి. .

# సమ్మర్ వెకేషన్ లో స్టార్ హీరోలు

హైదరాబాద్, మే 1, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు.. ప్రస్తుతం దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళితో సినిమా చేస్తున్నారు. గ్లోబల్ రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ కొన్ని రోజులుగా జోరుగా సాగుతోంది. అయితే, సమ్మర్ వచ్చేయడంతో బ్రేక్ తీసుకునేందుకు మహేశ్ డిసైడ్ అయ్యారు. పెద్ది షూటింగ్ నుంచి మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కూడా విరామం తీసుకున్నారట. ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోనే సాగుతోంది. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా మధ్య పాటను రాజమౌళి చిత్రీకరిస్తున్నారని షూటింగ్ అప్‌డేట్ బయటికి వచ్చింది. అయితే, ఈ షెడ్యూల్ నేటితోనే ఫినిష్ కానుందని సమాచారం. దీంతో నెలరోజుల పాటు బ్రేక్ తీసుకోనున్నారట మహేశ్ బాబు.నెల రోజుల సమ్మర్ బ్రేక్‌లో ఫ్యామిలీతో కలిసి మహేశ్ వెకేషన్‌కు వెళ్లే ఛాన్స్ ఉంది. విరామం తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఓ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి ఇటీవలే ఓ క్రేజీ రూమర్ వచ్చింది. డ్రాగన్ల బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఫైట్ సీన్‌ను డైరక్టర్ రాజమౌళి ప్లాన్ చేస్తున్నారనే ఊహాగానాలు వినిపించాయి.సుమారు రూ.1000కోట్ల భారీ బడ్జెట్‌తో ఎస్ఎస్ఎంబీ29 చిత్రం రూపొందనుందనే అంచనాలు ఉన్నాయి. ఆర్ఆర్ఆర్ చిత్రంతో గ్లోబల్ రేంజ్‌లో రాజమౌళి పాపులర్ అయ్యారు. దీంతో ఇంటర్నేషనల్ టార్గెట్‌గా ఈ అడ్వెంచర్ యాక్షన్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మైథలాజికల్ టచ్ కూడా ఉంటుందనే రూమర్ ఉంది. ఇటీవలే హిట్ 3 ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు హాజరైన రాజమౌళిని ఎస్ఎస్ఎంబీ29 అప్‌డేట్ కోసం సుమ అడిగితే.. ఆయన ఏమీ చెప్పలేదు.పెద్ది సినిమా షూటింగ్‌లో కొన్ని వారాలుగా ఫుల్ బిజీగా ఉన్నారు రామ్‌చరణ్. ఈ చిత్రానికి ఉప్పెన ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే వచ్చిన పెద్ది గ్లింప్స్ మోతమోగించింది. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో కొన్ని రోజులుగా సాగుతోంది. అయితే, షూటింగ్ నుంచి చరణ్ ప్రస్తుతం బ్రేక్ తీసుకున్నారని తెలుస్తోంది.షూటింగ్ నుంచి రామ్‌చరణ్ మూడు వారాల విరామం తీసుకోనున్నారు. ఫ్యామిలీతో కలిసి లండన్ వెకేషన్‌కు వెళ్లనున్నారు. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్‌చరణ్ మైనపు విగ్రహ ఆవిష్కరణ మే 9న జరగనుంది. ఈ కార్యక్రమానికి చరణ్ హాజరుకానున్నారు. అలాగే, లండన్‌లోనే వెకేషన్ ఎంజాయ్ చేయనున్నారు.పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, దివ్యేందు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమా బ్యానర్లు ప్రొడ్యూజ్ చేస్తున్నాయి. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది 2026 మార్చి 27న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా రామ్‌చరణ్ రస్టిక్ మాస్ లుక్‌లో ఉన్నారు. ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ అదిరిపోయే రెస్పాన్స్ దక్కించుకుంది. చిత్రంపై హైప్‌ను మరింత పెంచేసింది

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి చిన్ని

విజయవాడ రాణిగారితోటలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఫించన్ సొమ్ము అందజేసారు. కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా ఫించన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. చంద్రబాబు అధికారంలోకి రాగానే విడతల వారీగా కాకుండా ఒకేసారి పెంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు.

# నెడు ప్రధాని మోదీ అమరావతి టూర్ సభకు 5 లక్షల మంది 6600 బస్సులు:

అమరావతి పునర్‌నిర్మాణ పనులు పెద్దఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు.

ఒక్కొక్క బస్సులో 120 ఆహారపొట్లాలు, 100 అరటిపండ్లు, 120 నీటిసీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు నేడు మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది.

కిచిడి, చట్నీతోపాటు ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గమధ్యలో ఉన్న ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సభాప్రాంగణంలో ప్రతి గ్యాలరీలోనూ ఆరుగురితో కూడిన వైద్య బృందం ఉంటుంది. ఎవరైనా అస్వస్థతకు గురైతే ఎక్కడికి తరలించాలో గ్యాలరీ ఇంఛార్జ్ అధికారి సమన్వయం చేసుకుంటారు.

ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోదీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ కొలుసు పార్థసారథి దిశానిర్దేశం చేశారు.

# బీసీ సంఘాల సంబురాలు

హైదరాబాద్ జనాభా లెక్కల్లో కులగణన చేయాలన్న కేంద్ర నిర్ణయంపై... పలు బీసీ సంఘాలు హైదరాబాద్ లో సంబరాలు చేశాయి. ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో హైదర్ గూడ కూడలి లో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీసీ ఆజాద్ ఐకాస ఛైర్మన్ బత్తుల సిద్దేశ్వర పటేల్, ఢిల్లీ లో 22 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతిఫలం దక్కిందని ఆళ్ల రామకృష్ణ అన్నారు. దశాబ్దాల నిరీక్షణ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జాతి గణనలో కుల గణన చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా వేగవంతం చేయాలని మోదీకి విజ్ఞప్తి చేశారు.

## ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజో కు పదోన్నతి.

### విద్యా కమిషన్ చే ప్రొఫెసర్ గా ఉత్తర్వులు జారీ.

### ఘనంగా సన్మానించిన అధ్యాపకులు.

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిసాన్ ఓజో కు కళాశాల విద్యా కమిషనర్ ఏ. దేవసేన ప్రిన్సిపాల్ కు పదోన్నతి కలిగిస్తూ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు 19-6-2019 వర్తింప చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.2008 ప్రిన్సిపాల్ మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకునిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజో అంచలంచలుగా ఎదుగుతు ప్రొఫెసర్ గా ప్రదోన్నతి పొందారు

# ఆస్కార్ అవార్డ్ అందుకున్న తొలి భారతీయుడు,సినీ దర్శకుడు, భారతరత్న సత్యజిత్ రే -నేడు ఆయన జయంతి

ఆస్కార్ అవార్డ్ అందుకున్న తొలి భారతీయుడు సత్యజిత్ రాయ్ భారతదేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. ఆతను ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించాడు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో మే 2,1921 న జన్మించిన సత్యజిత్ రాయ్ కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలోనూ, రవీంద్రనాథ్ టాగోర్ స్థాపించిన శాంతినికేతన్ లోని విశ్వభారతి విద్యాలయము లోనూ చదివాడు. వ్యాపార కళాకారునిగా కెరీర్ ప్రారంబించిన రాయ్, లండన్ లో ఫ్రెంచి నిర్మాత జాన్ రెన్వాను కలిసాక, ఇటాలియన్ "నియోరియలిస్టు" సినిమా బైసికిల్ థీవ్స్ తరువాత సినిమాలు తీయడంపై ఆసక్తి పెంచుకున్నాడు.

రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది. ఆయనకి దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉంది. తన సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే (కథాగమనము), కేస్టింగ్ (నట సారథ్యము), సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవాడు. సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నాడు.

1992లో, అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (ఆస్కార్) సత్యజిత్ రాయ్కి అకాడమీ గౌరవ పురస్కారం (ఆస్కార్ అవార్డు) అందించారు. గౌరవ ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగానూ, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగప్రముఖునిగానూ నిలిచారు. తాను మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, తన చలనచిత్ర జీవితంలో ఇది అత్యంత గొప్ప విజయంగా ప్రకటించారు.ఏప్రిల్ 23 1992 కొలకత్తా లో మరణించాడు.

# రేవంత్ లక్ష్యం ఏమిటీ

హైదరాబాద్, మే 1, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్‌పై సూటిగా ప్రశ్నలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా అన్ని సౌకర్యాలు, హోదాలు కల్పించినప్పటికీ, ఆయన బాధ్యతలను నిర్వర్తించకుండా ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకోవడం ఎందుకని రేవంత్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం బలంగా, చురుకుగా ఉండాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రజల సమస్యలపై గొంతు వినిపించకపోవడం, సభలో చురుకైన పాత్ర పోషించకపోవడం పట్ల రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ తన వ్యాఖ్యల్లో ప్రతిపక్ష నాయకుడి బాధ్యతలను గుర్తు చేస్తూ, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నాయకులు వారి దగ్గరకు వెళ్లి సమస్యలను అర్థం చేసుకోవాలని సూచించారు. "పిల్లల్ని పంపేందుకు మీరెందుకు ప్రతిపక్ష నాయకుడిగా ఉండాలి? పార్టీ అధ్యక్షుడిగా ఉండి ప్రజల కోసం ఎందుకు పనిచేయట్లేదు?" అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కేవలం అధికారం, ఆదాయం కోసం కాకుండా, ప్రజల సేవ కోసం పనిచేయాలని రేవంత్ పరోక్షంగా సూచించారు. ఈ వ్యాఖ్యలు ప్రతిపక్ష నాయకత్వంలో చోటుచేసుకున్న నిష్క్రియాత్మక వైఖరిని ఎత్తిచూపేలా ఉన్నాయి.రేవంత్ రెడ్డి తన విమర్శల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేశారు. ప్రతిపక్షం కేవలం విమర్శలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ విధానాలను పరిశీలించి, ప్రజలకు అనుకూలమైన సూచనలు అందించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఈ బాధ్యత నుంచి తప్పుకోవడం వల్ల ప్రజల సమస్యలు సరిగా చర్చకు రావడం లేదని రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ఆయన ప్రతిపక్షం చురుకైన పాత్ర పోషించాలని, అవసరమైతే ప్రభుత్వంతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న డైనమిక్స్‌ను సూచిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం నిష్క్రియంగా మారినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కేసీఆర్ శాసనసభలో చురుకుగా పాల్గొనకపోవడం, ప్రజల మధ్యకు వెళ్లకపోవడం వంటి అంశాలు బీఆర్ఎస్ పార్టీపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, రేవంత్ వ్యాఖ్యలు రాజకీయంగా కేసీఆర్‌ను ఒక కూడలిలో నిలబెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ప్రకటిస్తోంది. ఈ సమయంలో ప్రతిపక్షం నిద్రాణస్థితిలో ఉండటం వల్ల ప్రభుత్వం తన విధానాలను మరింత బలంగా అమలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం విమర్శలకు పరిమితం కాకుండా, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం యొక్క బాధ్యతాయుతమైన పాత్రను గుర్తుచేసే విధంగా ఉన్నాయి. కేసీఆర్ ఈ పిలుపును స్వీకరించి, మరింత చురుకైన రాజకీయ పాత్ర పోషిస్తారా లేక ఈ విమర్శలను పట్టించుకోకుండా మౌనంగా ఉంటారా అనేది తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన అంశంగా మారింది.

# అమరావతికి నిధులు ఎలా

విజయవాడ, మే 1 ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను రూ. 77,249.15 వేల కోట్లు అంచనాతో చేపట్టినట్లుగా ప్రభుత్వం చెబుతోంది.ఒకవైపు లోటు బడ్జెట్.. మరోవైపు అప్పుల భారం ఉన్నప్పటికీ రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామంటోంది.మరి ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులు ఏపీ ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుంది?అమరావతి నిర్మాణ పనులకు నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?నిధులు ఎలా తెస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది?ఇప్పుడు చేపట్టనున్న అమరావతి పునర్నిర్మాణ పనులలో భాగంగా మొత్తం 100 పనులను రూ.77,249 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నట్లుగా రాష్ట్ర మంత్రి నారాయణ చెప్పారు."వరల్డ్ బ్యాంకు, ఏడీబీ చెరో రూ. 6,700 కోట్లు చొప్పున రూ.13,400 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించాయి. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు రూ. 5వేల కోట్లు ఇస్తోంది" అని వివరించారు.

వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వచ్చిన మొత్తంతో పాటు కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కలుపుకొని ఈ ఏడాది ఏప్రిల్ 1న రూ.4,285 కోట్లు ఏపీకి అందాయని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.ఇవి కాకుండా హడ్కో నుంచి రూ.11వేల కోట్లు రుణంగా తీసుకోనుంది ఏపీ ప్రభుత్వం. ఇందుకు సంబంధించి సమ్మతి లేఖ (లెటర్ ఆఫ్ కన్సెంట్)ను తమ ప్రభుత్వం అందించిందని చెప్పారు నారాయణ.'బ్యాంకులు, ఫండింగ్ ఏజెన్సీల నుంచి తీసుకోగా.. మిగిలిన నిధులను భూములు మార్ట్‌గేజ్ చేయడం, విక్రయాలు, లీజుకు ఇవ్వడం ద్వారా సేకరించబోతున్నాం" అని నారాయణ చెప్పారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వస్తున్న రుణ భారం పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏపీ ప్రజలపై పడే వీలుందని విజయవాడకు చెందిన ఆర్థిక శాస్త్ర నిపుణుడు ఒకరు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తన బ్యాలెన్స్ షీట్‌లోకి ఈ రుణాలను తీసుకుంటేనే ఏపీ భారం తగ్గుతుందని వివరించారు.అలాగే, 'మల్టీలేటరల్ లోన్ అసిస్టెన్స్' పేరుతో అమరావతి నిర్మాణానికి అప్పులు ఇస్తున్నామని చెబుతోంది కేంద్ర ప్రభుత్వం. వివిధ సంస్థలు లేదా బ్యాంకుల నుంచి ఈ రుణాలు ఏపీకి అందనున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అవసరాన్ని గుర్తించి, మల్టీలేటరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయం అందేందుకు ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్లు సమకూరుస్తాం. వచ్చే సంవత్సరాల్లోనూ అదనపు నిధులు సమకూరుస్తాం' అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.ఈ రూ.15 వేల కోట్లు గ్రాంటా, లేక రుణమా అనేది ఆ ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. కానీ, ఆ రూ.15 వేల కోట్లతో పాటు చాలా వరకూ రుణాలు, రాష్ట్ర ప్రభుత్వానికి అందేలా కేంద్రం ఫెసిలిటేట్ చేస్తుందని, వాటితో పాటుగా కొంత గ్రాంటు కూడా ఉంటుందని తర్వాతి పరిణామాల్లో పలు ప్రకటనల ద్వారా స్థూలంగా తేలింది.ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 94(3) ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అవసరమైన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలనే నిబంధన ఉంది.ప్రకారం, ఇప్పటివరకు "స్పెషల్ అసిస్టెన్స్ (గ్రాంట్లు)" రూపంలో ఏపీ రాజధాని ప్రాంతంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి రూ.2,500 కోట్లు ఇచ్చినట్లు కేంద్రం చెబుతోంది. ఈ ఏడాది మార్చిలో లోక్ సభలో తిరుపతి ఎంపీ గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దీనిపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.అమరావతి కోసం చేసే అప్పులు ఏపీ తీసుకునే రెగ్యులర్ రుణ పరిమితి (సీలింగ్) కిందకు రావని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

అలాగే, వరల్డ్ బ్యాంకు రుణానికి ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఏడీబీ ఇచ్చే అప్పులకు ఫిబ్రవరి 10 నుంచి లోన్ టర్మ్ మొదలైందని కేంద్రం చెప్పింది.తాజాగా ప్రాజెక్టు ఖర్చులో పది శాతం మించకుండా (గరిష్ఠంగా రూ.1500 కోట్లు) 'స్పెషల్ అసిస్టెన్స్' కింద ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం గ్రాంటు కింద రూ.1,560 కోట్లు ఇస్తోందని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, హడ్కో.. ఇలా వివిధ సంస్థల నుంచి తీసుకువస్తున్న అప్పులతో అంతిమంగా ప్రజలపైనే భారం పడుతుందని ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు చెప్పారు."స్పెషల్ అసిస్టెన్స్ పేరుతో డబ్బులు ఇస్తున్నామని అంటున్నారు. వాటిని సీఆర్డీఏనే చెల్లించాలి. అది కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి. రాష్ట్రం కట్టకపోతే కేంద్రంపై భారం పడుతుంది. కానీ, కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఆంధ్రప్రదేశ్ నుంచే రికవరీ చేస్తుంది" అని ఆయన వివరించారు.అయితే, దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ, ప్రజలపై ఒక్క రూపాయి భారం పడకుండా అమరావతి నిర్మిస్తున్నామన్నారు."గతంలో ల్యాండ్ పూలింగ్‌లో సేకరించిన భూమిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కూడా ఇచ్చేశాం. అవి పోగా, సీఆర్డీయేకి 4 వేల ఎకరాల భూమి మిగులుతుంది. ఆ 4 వేల ఎకరాలను భవిష్యత్తులో వేలం వేసి, రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, హడ్కో వంటి సంస్థల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించేలా ప్రణాళికలు వేశాం" అని బీబీసీ ఇంటర్వ్యూలో మంత్రి నారాయణ చెప్పారు."అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా నగరాన్ని నిర్మిస్తున్నాం" అని ప్రకటిస్తూ వస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.6 వేల కోట్లు ప్రతిపాదించింది ఏపీ ప్రభుత్వం. ఇది ప్రతిపాదనే తప్ప కేటాయింపు కాదు.

ఏపీ బడ్జెట్‌లో గత పదేళ్లగా అమరావతికి జరిగిన నిధుల కేటాయింపులు పరిశీలిస్తే..

2015-16 బడ్జెట్ ? రూ.3,168 కోట్లు

2016-17 ? రూ.1,500 కోట్లు

2017-18 ? రూ.1,061 కోట్లు

2018-19- రూ.1,000 కోట్లు

2019లో జగన్ ప్రభుత్వ హయాంలో జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారు.అనంతరం, మూడు రాజధానుల విధానాన్ని తెరపైకి తీసుకొచ్చి వైసీపీ ప్రభుత్వం అమరావతిని పక్కనబెట్టింది. ఆ తర్వాత నిధుల కేటాయింపు జరగలేదు.మరోవైపు, 2025-26 బడ్జెట్‌లో రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లుగా ఉంటుందని సభకు చెప్పారు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఏడాది మార్చి 31నాటికి రూ.5,62,557 కోట్లు అప్పు ఉందని మార్చి 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంజక్ చౌదరి చెప్పారు.టీడీపీ ప్రభుత్వం 2019లో దిగేపోయే సమయానికి రూ.39,875 కోట్ల విలువైన పనులు నిర్మాణదశలో ఉన్నాయని అప్పట్లో సీఆర్డీఏ అధికారి ఒకరు చెప్పారని పేర్కొంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుడు జులైలో అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై శ్వేతపత్రం విడుదల చేసింది.ప్రకారం, 2019కి ముందు ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు, రోడ్లు, ఇతరత్రా మౌలిక వసతుల కోసం రూ.51,687 కోట్లు అవసరమని అంచనా వేసింది.ఇటీవల విలేఖరులతో మాట్లాడుతూ, 2014-19 మధ్య దాదాపు రూ.5 వేల కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి పి.నారాయణ చెప్పారు.అయితే, 2019కి ముందు రూ.51 వేల కోట్లతో అంచనాలు వేసిన ప్రభుత్వం, కేవలం 5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్న విమర్శలు కూడా వచ్చాయి."అప్పటి ఖర్చులతో పోల్చితే భవనాలు, ఇతరత్రా వసతులకు సంబంధించి నిర్మాణ వ్యయం రూ.12,392 కోట్లకు పెరిగింది" అని సీఆర్డీఏ తెలిపింది.ఇందులో ఐకానిక్ టవర్ల నిర్మాణం 2018లో అంచనా వ్యయం రూ.2271.14 కోట్లుగా ఉండేది. ప్రస్తుతం అంచనా వ్యయం రూ.4,688 కోట్లకు పెంచింది. మరోవైపు, తాజాగా అసెంబ్లీ భవన నిర్మాణం రూ.590 కోట్లు అంచనా కాగా? 4.48 శాతం ఎక్సెస్ తో ఎల్ అండ్ టీ సంస్థకు రూ.617 కోట్లకు పనులు అప్పగించింది.హైకోర్టు భవన నిర్మాణానికి రూ.750 కోట్లు అంచనా వ్యయం కాగా, 4.52 శాతం ఎక్కువకు రూ.786 కోట్లకు ఎన్సీసీ సంస్థకు పనులు అప్పగించింది.

# హైవే ప్రాజెక్టులకు అడగడుగునా అడ్డంకులు

## భూసేకరణలో ప్రధాన ఇబ్బందులు..

హైదరాబాద్, మే 1, రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. వివిధ కారణాలతో క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న ఇబ్బందుల ఫలితంగా భూసేకరణ ఎక్కడికక్కడ పెం డింగ్‌లో ఉంటోంది. ఫలితంగా హైవేల నిర్మాణంలో పెద్దగా పురోగతి కనిపించడం లేదుపలు హైవే ప్రాజెక్టులకు భూసేకరణ ఆలస్యం వల్ల పనులు చేపట్టేందుకు ఇబ్బంది అవుతోందని ఇప్ప టికే పలుమార్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పేర్కొన్నారు.అటవీశాఖ అనుమతుల జాప్యం కారణంగా సుమారు 10 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాము వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రూ.4,891 కోట్లతో 233 కి.మీ మేర చేపట్టిన 7 హైవే ప్రాజెక్టులను ఇప్పటికే కేంద్రం మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నం నుంచి వరంగల్, హైదరాబాద్ మీదుగా కొడంగల్ (రావులపల్లి) వరకు ఉన్న ఎన్‌హెచ్163 హైవే పరిధిలో హైదరాబాద్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న పర్యావరణ ఇబ్బందుల కారణంగా పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నా యి. ఫలితంగా నగరం నుంచి చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్, బీజాపూర్ వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మహారాష్ట్రలోని దౌండ్ నుంచి ఒడిశాలోని కోరాపుట్ వరకు ఉన్న ఎన్ హెచ్ 63 పరిధిలో నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో 131 కి.మీ మేర హైవే విస్తరణ పనులు సాగుతున్నాయి. 554 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..206 హెక్టార్లకు ముసాయిదా అవార్డులు సిద్ధం చేశారు. మరో 287 హెక్టార్లకు అవార్డులు సిద్ధం చేయాల్సిఉంది. ఈ సెక్షన్‌లో పలుచోట్ల భూములపై కోర్టు కేసులు నడుస్తున్నాయి.

నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్163జీ)ను ప్రత్యేక ఎకనామిక్ కారిడార్ చేయాలనే తలంపుతో కేంద్రం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైవే పరిధిలోని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలో సుమారు 280 కిమీ మేర గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు జరుగుతుండగా..1,394 హెక్టార్ల భూసేకరణ అవసరం కాగా..ఇప్పటివరకు 1,056 హెక్టార్ల భూసేకరణ మాత్రమే పూర్తయింది.

జగిత్యాల, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మధ్య ఉన్న ఎన్‌హెచ్-563పరిధిలో హైవే విస్తరణ పనుల కోసం 250 హెక్టార్ల భూసేకరణకుగాను 211 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. మిగతా భూసేకరణ కోసం అధికారులు ప్రయత్ని స్తున్నారురీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగం కోసం 1,920 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..1,689 హెక్టార్ల భూసేకరణకు అవార్డులు చేసి ఎన్‌హెచ్ అధికా రులకు పంపించారు. ఇంకా సుమారు 12శాతం భూసేకరణ పూర్తయితే ఒకేసారి మొత్తం పనులు చేపట్టేందుకు అవకాశం లభిస్తుంది. రూ.18,772 కోట్లతో చేపట్టే ఉత్తర భాగం పనులను త్వరగా చేపట్టాలని ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉపరితల కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీని కోరారు. ఇప్పటికే పంటసాగు చేస్తున్న భూములను భూసేకరణలో భాగంగా ఇచ్చేందుకు రైతులు ఒప్పుకోవడం లేదు. కొన్ని చోట్ల పట్టాదారులు అందుబాటులో లేకపోవడం కూడా సమస్యగా మారింది. మార్కెట్‌లో ఎకరా ధర రూ.50లక్షల నుంచి రూ.4కోట్ల వరకు పలికేచోట భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చే రూ.10లక్షలకు రైతులు, భూముల యజమానులు ఒప్పుకోవడం లేదు. ధర పెంచాలని కోరుతున్నారు. మరికొందరు భూములను ఇచ్చేందుకు ససేమిరా అంటూ కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. మరికొందరు రైతులు మాత్రం భూసేకరణకు ఒప్పుకుంటున్నా తమకు మరోచోట అంతేస్థాయిలో భూములు కావాలని కోరుతున్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రానున్నారు. ఈ నేపథ్యంలో భూసేకరణను వేగవంతం చేస్తూ ఆయనతో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం లభిస్తుంది. రాష్ట్రంలో చేపడుతున్న పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల్లో భూసేకరణలో ఏర్పడిన ఇబ్బందులను తొలగించేందుకు సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది.

భూసేకరణలో వెనకబాటుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## ఎరుపెక్కిన ఏదులాపురం...

### ఎర్రజెండాల రెపరెపల నడుమ ఘనంగా మేడే 139 వ వేడుకలు

వరంగల్ క్రాస్ రోడ్ డివిఆర్ సర్కిల్లో సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. 500 ద్విచక్ర వాహనాలతో భారీగా ర్యాలీ జరిగింది. శ్రీరామ్ నగర్ నుంచి ప్రారంభమై వరంగల్ క్రాస్ రోడ్, ఆటోనగర్ ,ఏదులాపురం స్టేజి, ఆదిత్య నగర్, ఎదులాపురం ,తాళ్ళేసి తండా ,సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీ నాయుడుపేటలలో డీజే శబ్దాల నడుమ ఎర్రని జెండాల రెపరెపలతో అట్టహాసంగా సాగింది.

# ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3 జి.యం




కమాన్ పూర్ ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.09 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.76 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 88 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.46 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.00 లక్షల టన్నులు అనగా 100 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.09 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.

అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు. వేసవి కాల ఉష్ణోగ్రతలనకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు

# జవాన్లకు సన్ స్ట్రోక్

ఖమ్మం, మే 1,కర్రె గుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని ఈ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు ముఖ్యమైన నేతలు తలదాచుకున్నారన్న సమాచారంతో.. భద్రతా బలగాలు విస్తృతమైన గాలింపు చర్యలు చేపట్టాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే పలువురు మావోయిస్టులు హతమయ్యారు. తాజాగా.. జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.భద్రతా బలగాలు డ్రోన్లు, హెలికాప్టర్లను ఉపయోగిస్తూ అణువణువు గాలిస్తున్నాయి. గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గఢ్ డీఆర్జీ, సీఆర్పీఎఫ్ వంటి వివిధ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించేందుకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు కూడా రంగంలో ఉన్నాయి. ఈ ప్రాంతం మావోయిస్టులకు సురక్షితమైన స్థావరంగా ఉండటంతో.. భద్రతా బలగాలు అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఆపరేషన్ ముగిసే వరకు ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది.దాదాపు 10 వేల మందికి పైగా భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం అడవుల్లో కూంబింగ్ చేస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచే కర్రె గుట్టలను అన్నీ వైపులా చుట్టుముట్టాయి. కర్రె గుట్టల చుట్టూ తూర్పున భద్రాద్రి- కొత్తగూడెం జిల్లా చర్ల, దక్షిణాన ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలు, ఉత్తరాన పూజారి కాంకేర్, పశ్చిమాన ఇంద్రావతి నది ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతున్నది.అయితే గత మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ములుగు జిల్లాలో 40 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బండరాళ్ల కారణంగా మరో రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే 40 మందికి పైగా వడదెబ్బకు గురికాగా, ఆర్మీ హెలికాప్టర్‌లో దగ్గర్లోని వెంకటాపురం, భద్రాచలం ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. కొందరిని రోడ్డు మార్గాన వరంగల్‌కు పంపించి చికిత్స అందిస్తున్నారు.కర్రె గుట్టల్లో కూంబింగ్ చేయడం అతి పెద్ద సవాల్ అని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. గతేడాది జులైలో కూడా గుట్టల పైకి కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలు.. ప్రతికూల వాతావరణంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. ఓవైపు ఎండ, మరోవైపు వానలో గుట్టలు ఎక్కుతూ దిగుతూ నాలుగు రోజుల పాటు 60 కిలోమీటర్ల దూరం నడిచారు. ఈ క్రమంలో జవాన్లు నడవలేని స్థితికి చేరుకున్నారు. గుట్టల్లో చిక్కుకున్న వారందరినీ స్థానికుల సహాయంతో గుర్తించి.. ఆర్మీ హెలికాప్టర్లలో హాస్పిటల్స్‌కు తరలించాల్సి వచ్చింది.

## ఇందిరమ్మ ఇంటికోసం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

సూర్యాపేట తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన భయ్యా కనకయ్య ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాకపోవడంతో మనస్థాపానికి గురై వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు,, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నచ్చజెప్పి కిందకు దించి వివరాలు సేకరించి పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో ఓ నాయకునికి 20వేల రూపాయలు ఇచ్చానని భయ్యా కనకయ్య ఆరోపించాడు. డబ్బులు ఇచ్చినా ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో నా పేరు లేకపోవడంతో ఆవేదన చెంది ఆత్మహత్యకు యత్నించాలని కనకయ్య అన్నాడు.

## కర్రె గుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన భద్రతా బలగాలు

ములుగు తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రె గుట్టపై మావోయిస్ట్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారీ ఆపరేషన్ నిర్వహించిన భద్రత బలగాలు బుధవారం రాత్రికి .రెండు కొండలను స్వాధీనం చేసుకున్నాయి. మూడో కొండపై హెలికాప్టర్ సహాయంతో బలగాలను దించారు. 5వేల అడుగుల ఎత్తులో 100 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ కర్రెగుట్ట పై భద్రత దళాలు మావోయిస్టులు అమర్చిన 150 ఐఈడీ బాంబులను నిర్వీర్యం చేశాయి. 24 వేల మంది బలగాలతో మావోయిస్ట్ కీలక నేతలు హిడ్మా, దామోదర్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు.. ఆ క్రమంలో గుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన దృశ్యాలు విడుదల చేశారు

## సింహాచలం ఘటన బాధిత కుటుంబాలను పరామర్శించిన వైఎస్ జగన్

విశాఖపట్నం సింహాచలంలో జరిగిన ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా చందనోత్సవం ఏర్పాట్లపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగు రు ప్రాణాలు కోల్పోవడం, అందులో నూ ఒకే కుటుంబానికి చెందిన నలు గురు ఉండటం అత్యంత బాధాకర మని అన్నారు.మృతుల కుటుంబా లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా, ప్రభు త్వం చందనోత్సవానికి కనీస ఏర్పా ట్లు చేయడంలో విఫలమైందని, భక్తులకు సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన ఆరోపించారు.

## స్టీల్ ప్లాంట్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం

విశాఖపట్నం మే డే స్ఫూర్తితో విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోడాని కి పోరాటాన్ని మరింత ఉధృతం చేద్దామని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు.స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ సిఐటియు కార్యకర్తలు మేడే కవాతు ను నిర్వహించారు. మేడే పతాకాన్ని సిహెచ్ నర్సింగరావు ఆవిష్కరించారు.అనంతరం మేడే సభలో సిహెచ్ నర్సింగరావు మాట్లా డుతూ పెట్టుబడిదారి ఆర్థిక విధా నాలను ద్వారా ప్రపంచ ఆర్థిక సంక్షో భం రోజురోజుకీ మరింత తీవ్రమవు తోందని ఆయన అన్నారు. దీని ఫలి తంగానే అనేక పరిశ్రమలు మూత బడుతున్నాయని ఉద్యో గాలు కోల్పోయి నిరుద్యోగం పెరిగి,ఆర్థిక అసమానతలు పెరిగి తద్వారా తీవ్రవాదం, అరాచకాలు పెరుగు తున్నాయని ఆయన వివరించారు. అదేవిధంగా నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పని ప్రదేశాలలో కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా అమలులోకి తీసుకు వస్తున్నారని ఆయన వివరించారు. దీనికి వ్యతిరేకంగా మే 20 జరుగుతున్న దేశవ్యాప్తపు సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపుని చ్చారు.

# భారత్ కు బిగ్ రిలీఫ్

న్యూఢిల్లీ, మ 1, (న్యూస్ పల్స్) అమెరికా భారత్‌పై విధించిన 26శాతం సుంకాలు తగ్గనున్నాయా..? గుడ్ న్యూస్ రానుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు సంబంధించి రెండు దేశాల మధ్య త్వరలోనే డీల్ కూడా కుదిరే అవకాశాలు ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే హింట్ ఇచ్చారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వందరోజుల పాలన పూర్తైన సందర్భంగా వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని ప్రస్తావించారు ట్రంప్. భారత్‌తో టారిఫ్ చర్చలు జరుగుతున్నాయని.. ఇటీవల ప్రధాని మోదీ అమెరికాకు వచ్చిన సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. త్వరలోనే అది కార్యరూపం దాలుస్తుందని భావిస్తున్నా అంటూ ట్రంప్ పేర్కొన్నారు.భారత్‌తో డీల్‌పై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. దీనిపై త్వరలో ఢిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా లాంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమన్నారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తమ దగ్గర ఒక వాణిజ్య ఒప్పందం ఉందని, కానీ దానికి ఆ దేశ ప్రధాని, పార్లమెంటు ఆమోదం తెలపాలన్నారు. అయితే, అది భారత్‌తోనే అయి ఉండొచ్చని తెలుస్తోంది.ఇటీవల ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అనంతరం 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై .. చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సైతం దిగాయి. అయితే, భారత్ మాత్రం భిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించి.. సఫలికృతమైంది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి. ఇరు దేశాల ప్రయోజనాలు.. పరిస్థితులకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఇదే సమయంలో సుంకాలపై కూడా చర్చలు తుది దశకు వచ్చినట్లు తెలుస్తోంది.

# కండిషన్ల తిరకాసులు

వరంగల్, మే 1,ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే.. ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. విడతల వారీగా నగదును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో వేస్తోంది. అయితే.. ప్రభుత్వం రూ.5 లక్షలకు తోడు.. ఇంకా కొంచెం డబ్బులు కలిపి మంచిగా ఇల్లు కట్టుకోవాలని చాలామంది అనుకున్నారు. కానీ.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే నిర్మించుకోవాలని ప్రభుత్వం షరతు పెడుతుండటంతో.. లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రంలో 70 వేల 122 ఇళ్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో 2వేల 830 మంది లబ్ధిదారులు పునాదిని పూర్తి చేసుకున్నారు. సుమారు 280 మందికిపైగా 600 చదరపు అడుగులకుపైగానే ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. దీన్ని గుర్తించిన అధికారులు మొదటి విడత బిల్లు రూ.లక్ష విడుదలకు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు అందిస్తామని స్పష్టం చేస్తున్నారు.ఈ పథకంలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో నిర్మాణాలు చేసుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం పలు సందర్భాల్లో వెల్లడించింది. ఇందిరమ్మ మోడల్ ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచింది. ఎలాంటి నిబంధనలను పెట్టబోమని స్పష్టం చేసింది. కానీ తాజాగా అధికారులు 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే ఇంటిని నిర్మించుకోవాలని పదేపదే చెబుతుండడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు కాకుండా.. తాము కూడా ఇంటికి అదనంగా ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు వివరిస్తున్నారు. పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ చెబుతోంది. 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని.. క్షేత్రస్థాయి అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం కాకుండా.. నచ్చినట్టు కట్టుకుంటే బిల్లులు రావనే విషయంపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

తాపీ మేస్త్రీలకు ఫుల్ డిమాండ్

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో సమస్యలు ఎదురవుతున్నాయి. కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరిగింది. అయితే ఈ పథకం ముదుకు సాగాలంటే.. భవన నిర్మాణ పనులు చేపట్టే తాపీ మేస్త్రీలు కీలకం. కానీ ప్రస్తుతం సరిపడా లేరు. దీంతో ప్రభుత్వ ఆదేశంతో అధికారులు దృష్టిపెట్టారు. గ్రామాల్లో కొరత ఉండటంతో.. ఎంపిక చేసిన కొందరికి శిక్షణ ఇప్పించేందుకు కసరత్తు చేస్తున్నారు.యువత అన్ని రంగాల్లో పని చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ భవన నిర్మాణ రంగానికి వచ్చేసరికి విముఖత కనబరుస్తున్నారు. దీంతో శిక్షణ ఇప్పించడం కూడా అధికారులకు కష్టంగా మారుతోంది. అయినా కొందరిని ఎంపిక చేసి.. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే ఆటంకాలు, మెలకువలు ఇతర అంశాలపై నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించనున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. ఆ ఖర్చుతోనే దృఢమైన నిర్మాణం ఎలా చేపట్టాలి, పునాది ఎలా ఉండాలి, సిమెంటు, ఇసుక, కంకర ఎంత పరిమాణంలో వినియోగించాలి, గోడ గట్టిగా ఉండాలంటే ఏంచేయాలి, స్లాబ్‌లో ఇనుము ఎంత వాడాలి ఇతర అంశాలపై అయిదు రోజులపాటు భోజన సౌకర్యంతో శిక్షణ ఇప్పించనున్నారు.

ఇందిరమ్మ ఇళ్లే కాకుండా.. భవిష్యత్తులో ఇతర ప్రైవేటు భవన నిర్మాణాల్లోనూ వీరికి ఉపాధి లభించేలా చేస్తామని అధికారులు భరోసా ఇస్తున్నారు.కొరత లేకుండా చేసేందుకు మహిళా తాపీమేస్త్రీలను కూడా ప్రభుత్వం రంగంలోకి దించుతోంది. తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లాలో 40 మంది మహిళలు తాపీ మేస్త్రీలుగా శిక్షణ తీసుకున్నారు. వీరికి కూడా న్యాక్ ఆధ్వర్యంలోనే శిక్షణ ఇచ్చారు. గతంలో భవన నిర్మాణ కూలీలుగా పనిచేసిన అనుభవం ఉన్న మహిళలను ఎంపిక చేశారు. వీరికి తక్కువ బడ్జెట్‌లో ఇంటిని ఎలా నిర్మించాలో శిక్షణలో వివరించారు.తెలంగాణతో పోలిస్తే.. ఆంధ్రాలో తాపీ మేస్త్రీలు ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువ మంది ఉంటారు. ఇప్పటికే హైదరాబాద్ సహా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో వీరు పని చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తాపీ మేస్త్రీల కొరత రావడంతో.. ప్రస్తుతం వీరికి డిమాండ్ పెరిగింది. ఆంధ్రా సరిహద్దు జిల్లాల్లో కొందరు లబ్ధిదారులు ఇప్పటికే వీరిని సంప్రదించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఆంధ్రా ప్రాంతానికి తాపీ మేస్త్రీలు పనులు చేస్తున్నారు.

## చివరి దశకు కగార్...
## జాతీయజెండా ఎగురేసిన ఆర్మీ

వరంగల్, మే 1 ఆపరేషన్ కగార్‌లో కీలక పురోగతి సాధించాయి భద్రతా బలగాలు. మావోయిస్టులకు కంచుకోటలాంటి కర్రెగుట్టల్లో జవాన్లు తొలిసారి జాతీయజెండా ఎగరవేశారు. వామపక్ష తీవ్రవాదంపై ఇది ప్రభుత్వం సాధించిన విజయం అంటున్నాయి భద్రతా బలగాలు. మార్చి 31,2026లోపు మావోయిస్టుల అంతమే పంతంగా ఆపరేషన్ కగార్ చేపట్టిన కేంద్ర బలగాలు..అందులో భాగంగా మావోయిస్టులకు గట్టిపట్టున్న కర్రెగుట్టల్లో వేట కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు కీలక నేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కోసం ఎప్పటికప్పుడు హెలికాప్టర్ల ద్వారా అదనపు బలగాలను తరలిస్తున్నారు. దట్టమైన అడవుల్లో తలదాచుకున్న మావోయిస్టుల కోసం శాటిలైట్ చిత్రాలను, అత్యాధునిక డ్రోన్లను ఉపయోగిస్తున్నారు.బ్లాక్ హిల్స్‌గా పేరొందిన కర్రెగుట్టలు..మావోయిస్టులకు అత్యంత స్ట్రాటజిక్ లొకేషన్. గోదావరి ఒడ్డున, దట్టమైన అడవులు, కొండలతో ఈ ప్రాంతం ఉంటుంది. అంతేకాదు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర బార్డర్ లొకేషన్. దీంతో ఈజీగా తప్పించుకునే వీలు ఉంటుంది. గతంలో తమకు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను కేంద్రబలగాలు స్వాధీనం చేసుకోవడంతో..ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా మావోయిస్టులు ఉపయోగించుకుంటున్నారు. దీంతో ఇక్కడ కూడా నియంత్రణ సాధిస్తే మావోయిస్టుల నెట్‌వర్క్‌కు తీవ్ర దెబ్బ తగులుతుందన్న ఉద్దేశంతోనే భద్రతా బలగాలు ఆపరేషన్ కర్రెగుట్ట చేపట్టాయి. ఈ గుట్టల్లో ఇప్పటికే మావోయిస్టులు ఉపయోగించిన బంకర్లను, డంప్‌లను స్వాధీనం చేసుకున్నారు.800 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ ప్రాంతం మొత్తం ప్రస్తుతం జవాన్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఈ గుట్టలో తలదాచుకున్న 1000 మంది మావోయిస్టుల కోసం అణువణువు గాలిస్తున్నారు జవాన్లు. మావోయిస్టుల కోసం డ్రోన్లతో గాలిస్తూ అనుమానం ఉన్న ప్రాంతాల్లో హెలికాప్టర్లతో బాంబులు వేస్తున్నారు. లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని మావోయిస్టులకు ఇప్పటికే స్పష్టమైన హెచ్చరికలను పంపించారు. రాయ్‌పూర్ నుంచి ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు ఐబీ చీఫ్ తపన్ దేకా. కర్రెగుట్టల్లో ఇప్పటికే తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు చేసిన బలగాలు.. కమ్యూనికేషన్ కోసం గుంజిపర్తి గ్రామంలో సెల్ టవర్‌ను కూడా ఏర్పాటు చేశారు.మరోవైపు భారీ ఎండల్లో దట్టమైన అడవుల మధ్య సాగుతున్న ఈ ఆపరేషన్‌లో బలగాలు కూడా టఫ్ కండీషన్‌ను ఫేస్ చేస్తున్నాయి. భారీ ఎండలకు జవాన్లు డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. దీంతో అస్వస్థతకు గురైన వారిని హెలికాప్టర్‌లో బీజాపూర్ తరలిస్తున్నారు. వారి ప్లేస్‌లో బ్యాకప్ టీములను పంపిస్తున్నారు. అయితే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా..ఆపరేషన్‌పై వెనక్కి తగ్గేదే లేదంటున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టు ఉద్యమాన్ని బలహీనపరచాలంటే కర్రెగుట్టల్లో ఆధిపత్యం సాధించడం కీలకమని చెబుతున్నారు. మరోవైపు తాము చర్చలకు సిద్ధమంటూ లేఖను విడుదల చేశారు మావోయిస్టులు. ప్రజా సంఘాలు కూడా కాల్పులు విరమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.అటు కేంద్రం మాత్రం ఆపరేషన్ కగార్‌పై వెనకడుగు వేసేది లేదంటోంది.

## రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి బీహెచ్‌ఈఎల్ రామచంద్రాపురం పోలీసు స్టేషన్ ముందు నూతనంగా నిర్మించిన బీహెచ్‌ఈఎల్ ఫ్లై ఓవర్ పై నుంచి దూకి వ్యక్తి మృతి చెందాడు. ఫ్లై ఓవర్ పై నుంచి అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యక్తి ఎవరని- రామచంద్రాపురం పోలీసులు పరిశీలిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

# కాలుష్యం వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్

రంగారెడ్డి మే 1,ఎలాంటి ప్రభుత్వ అమతి లేకుండా కాలుష్యం వెదజల్లే రెడీమిక్స్ ప్లాంట్ కొనసాగుతుంది. ఇటీవలనే పొంచి ఉన్న కాలుష్యం... రోగాల బారిన ప్రజలని లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పం దించి రెడ్ మిక్స్ ప్లాంట్ కు నోటీసులు జారీ చేశారు. కానీ ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో స్థానికులు రెడ్ మిక్స్ ప్లాంట్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండల పరిధి లోని నర్కూడ గ్రామంలో గత కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రెడీమిక్స్ ప్లాంటు కొనసాగుతోంది. 111 జీవో పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్లాంట్ కారణంగా నిత్యం తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతుంది.దీంతో స్థానికులు పలుసార్లు పంచాయితీ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తమ సమస్యను వెల్లిబుచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రచురితమైంది. దీంతో దీంతో అధికారులు స్పందించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్కూడ గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్ర లింగం సదరు రెడీమిక్స్ ప్లాంటు నిర్వాహకులకు ఎంపీడీవో మున్నీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఉన్న పత్రాలు, ఇతరత్రా అనుమతులను మూడు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అందులో పేర్కొన్నారు.కానీ గడువు దాటినా సదరు రెడీమిక్స్ ప్లాంట్ నిర్వాహకులు ఇప్పటివరకు తమ ప్లాంట్ కు సం బంధించి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోవడం విడ్డూరం. అసలు 111 జీవో పరిధిలో ఉన్న నర్కూడ గ్రామంలో రెడీ మిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు. ప్లాంటు నిర్వహణ వల్ల ప్రతినిత్యం తీవ్ర వాయు కాలుష్యం,దుమ్ముధూళి రావడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలు ష్యం పంటల దిగుబడి పై కూడా ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటై న రెడ్ మిక్స్ ప్లాంట్ పై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెడీమిక్స్ ప్లాంట్ కు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశాం. ఈ విషయం ఇటీవల నా దృష్టికి వచ్చింది. రెడీమిక్స్ ప్లాంట్ కు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు

# రాజీవ్ వికాస పథకం కేటగిరి 1, 2లకు పూర్ రెస్పాన్స్

కరీంనగర్, మే 1, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి.. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద లబ్ధిదారులకు రాయితీపై రుణాలు ఇవ్వనున్నారు. ఆ రుణాలతో సొంతంగా వ్యాపారాలను ప్రారంభించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. జూన్ 2న మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.ఈ పథకానికి సంబంధించి తొలుత కేటగిరీ 1, 2 కింద రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కేటగిరీల్లో ఆశించిన దానికంటే తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో అందరు దరఖాస్తుదారులకు లబ్ధి చేకూరేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. కేటగిరీ-1 కింద వంద శాతం రాయితీతో రూ.50 వేల విలువైన యూనిట్లు, కేటగిరీ-2 కింద 90 శాతం రాయితీతో రూ.లక్ష విలువైన యూనిట్లు మంజూరు కానున్నాయి.రాజీవ్ యువ వికాసం పథకానికి మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ లబ్ధిదారులు 16.23 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఇందులో 1.32 లక్షల దరఖాస్తులు కేటగిరీ-1, 2 కింద వచ్చాయి. ఈ కేటగిరీల కింద 2.8 లక్షల మందికి సహాయం చేయాలన్నది లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వం అనుమతులు కూడా మంజూరు చేసింది. కానీ దరఖాస్తులు ఆశించిన దాంట్లో సగం కూడా రాలేదు.ఎస్టీ కార్పొరేషన్ పరిధిలో రెండు కేటగిరీల కింద దాదాపు 62 వేల మందికి లబ్ధి చేకూర్చాలని భావిస్తే.. 4 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదు. ఈబీసీ కేటగిరీలోనూ 33 వేల మందికి లక్ష్యంగా పెట్టుకుంటే.. 2,500 దరఖాస్తులు కూడా రాలేదు. మొత్తంగా అన్ని కార్పొరేషన్ల పరిధిలో కేటగిరీ-1, 2 కింద నిర్ణయించిన లక్ష్యంలో సగం దరఖాస్తులు కూడా రాలేదు. ఈ నేపథ్యంలో.. ఈ కేటగిరీల కింద దరఖాస్తు చేసినవారికి రుణాలిచ్చి.. మిగతా నిధుల్ని కేటగిరీ-3, 4 రుణాల కింద సర్దుబాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకం కింద రూ.4 లక్షల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తులు అత్యధికంగా వచ్చాయి.

# కొత్త డీజీపీ ఎవరు
## రేసులో ఆరుగురు.. తెరపైకి సౌమ్య మిశ్రా

హైదరాబాద్, మే1, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు తదుపరి బాస్ ఎవరు? అనే చర్చ మొదలైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 6వ తేదీతో డీజీపీ డా.జితేందర్ పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.దీని కోసం ప్రభు త్వం తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 7 మంది ఐపీఎస్ అధికారులతో ప్యానెల్ లిస్ట్‌ను సిద్ధం చేసినట్టు సమాచారం. జాబితాను యూపీఎస్సీకి సిఫారసు చేసిందని తెలుస్తోంది. ఈ లిస్ట్ నుంచి యూపీఎస్సీ ముగ్గురు అధికారుల పేర్లను సిఫారసు చేస్తుంది.వారిలో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం డీజీపీగా నియమించే అవకాశం ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన సీనియర్ ఐపీఎస్ అధికారుల్లో తెలంగాణకు తర్వాత డీజీపీ ఎవరు కాబోతున్నారనే అంశంపై స్పష్టత వస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన ప్యానెల్ లిస్టులో 1990 బ్యాచ్‌కు చెందిన రవిగుప్తా, 1991బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్, 1994 బ్యాచ్‌కు చెందిన ఆప్టే వినాయక్ ప్రభాకర్, కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, బీ శివధర్‌రెడ్డి, డా. సౌమ్యమిశ్రా, శిఖా గోయల్ ఉన్నట్టు తెలుస్తోంది. కొత్త డీజీపీ నియామకంలో సీనియా రిటీకి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.అయితే రవి గుప్తా, సీవీ ఆనంద్, బీ శివధర్‌రెడ్డి, సౌమ్యమిశ్రా పేర్లు ప్రముఖంగా వినిపిస్తు న్నాయి. రవి గుప్తా ప్రస్తుతం హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. ఆయన గతంలో 2023 డిసెంబర్ నుంచి 2024 జూలై వరకు డీజీపీగా కూడా పనిచేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న శివధర్‌రెడ్డి వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారు.సీవీ ఆనంద్ ప్రస్తుతం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. సీవీ ఆనంద్ 2028 జూన్‌లో రిటైర్ కానున్నారు. సౌమ్య మిశ్రా, శిఖా గోయల్‌తో పాటు ఏడీజీలు మహేశ్ మురళీధర్ భగవత్, సజ్జనార్, స్టీఫెన్ రవీంద్ర పేర్లు కూడా వినిపిస్తున్నాయి. తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభు త్వం డీజీ కేడర్‌లోని సీనియర్ ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపా ల్సి ఉంటుంది. యూపీఎస్సీ ముగ్గు రు అధికారుల ప్యానెల్‌ను సిఫారసు చేస్తుంది. వారిలో ఒకరిని డీజీపీగా నియమించాలి. డీజీపీగా నియమితులయ్యే అధికారికి కనీ సం 30 ఏళ్ల సర్వీసు ఉండాలి. డీజీ లేదా ఏడీజీ ర్యాంక్ కలిగి ఉండాలి. కనీసం ఆరు నెలల సర్వీసు మిగిలి ఉండాలి.నియామకంపై సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్‌దత్తా, జస్టిస్ ఉజ్జల్‌భుయాన్‌తో కూడిన బెంచ్ కీలక తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణకు డీజీపీగా ఉన్న జితేందర్ పదవీ కాలం సెప్టెంబర్ 6న ముగుస్తుంది.అందులో భా గంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీ నియామకానికి రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచా రం. రవిగుప్తా, బీ శివధర్‌రెడ్డిలతో పోలిస్తే సీవీ ఆనంద్, ఆప్టే వినాయక్ ప్రభాకర్, సౌమ్య మిశ్రా, శిఖా గోయల్‌లకు ఎక్కు వ పదవీ కాలం ఉండటంతో రాష్ట్ర ప్రభు త్వం ఎవరిని తెలంగాణ కు కొత్త డీజీపీగా నియమిస్తుందో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బెట్టింగ్ భూతానికి యువకుడి బలి



మేడ్చల్ అప్పులు చేసి ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్కు పాల్పడగా..డబ్బులు పోవడంతో మనస్థాపంతో చెందిన యువ కుడు ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ యాదగిరి రెండో కుమారుడు రాహుల్ (24) ఇంటర్ వరకు చదివి ఓ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మద్యం తాగడం, ఆన్లైన్ బెట్టిం గ్లకు అలవాటు పడిన రాహుల్ అలియాస్ సన్నీ కొన్ని రోజులుగా అప్పులు చేసి ఐపీఎల్ బెట్టింగ్లో డబ్బులు పెట్టగా నష్టం వచ్చింది. దీంతో రూ.4 లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన రాహుల్ రాత్రి ఇంట్లో పై పోర్షన్లోని తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విష యాన్ని కుటుంబీకులు గమనించి కన్నీరుమున్నీరయ్యారు.

## ఐస్ క్రీం టేస్టింగ్ పోటీలు

హైదరాబాద్ అదరహో అనిపించిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్. చిన్నా, పెద్దా తేడా లేకుండా కళ్లకు గంతలు కట్టుకుని ఐస్ క్రీం టేస్ట్ చేసి ఫ్లేవర్స్ చెప్పిన పోటీదారులు. హై బిజ్ టీవీ ఉ ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఆధ్వర్యంలో జరిగిన ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీం టేస్టింగ్ ఛాలెంజ్. ఐస్ క్రీమ్ లవర్స్ అంతా ఒక్క చోట చేరారు. కళ్ళకు గంతలు కట్టుకుని ఐస్ క్రీమ్ రుచి చూసి.. దాని ఫ్లేవర్ చెప్పేందుకు పోటీ పడ్డారు. దీంతో, హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని నెక్స్ట్ ప్రీమియా మాల్ సందడిగా మారింది. పోటీదారులు, వీక్షకులు కలిపి 1000 మందికి పైగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సారి మూడో ఎడిషన్ కూ అద్భుత ఆదరణ లభించింది.

# విద్యార్థుల మధ్య ఘర్షణ



హైదరాబాద్ జేఎన్టీయూ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థుల పైన ఐబీఎస్ లా చదివే విద్యార్థులు దాడి చేశారంటూ విద్యార్థులు ఆరోపించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. అమ్మాయి విషయంలో అసభ్యంగా ప్రవర్తించడంతో అమ్మాయి తరపు సభ్యులు కాలేజీకి వచ్చి అడిగారని స్థానికులు తెలిపారు. దీనితో ఇరు వర్గాలకు చెందిన వారికి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్లు పోలీసులు తెలిపారు.

# సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలను ప్రకటించిన హామీలను అమలు చేయమని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకుల చావులు కోరుతున్నాడు రేవంత్ రెడ్డి తీరును హెచ్చరిస్తూ బీఆర్ ఎస్వి నాయకులు బషీర్బాగ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు నాగేందర్ కోదాటి మాట్లాడుతూ రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్కు నిద్ర పట్టడం లేదు. కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నడు.. కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక తల తోక లేనటువంటి మాటలు మాట్లాడుతుండని అన్నారు.

15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా నీ ఆరు గ్యారెంటీలు ఏమైనయి, నీ 420 హామీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు రూ. 2,500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, రూ. 15 వేల రైతు భరోసా ఏమైంది..తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని కాంగ్రెస్కు కల్పించిండు కేసీఆర్ కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్..రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే నిన్ను రాష్ట్రంలో తిరగనియ్యం ఈ కార్యక్రమంలో :ఖీూఎ నాయకులు నితీష్, రాహుల్, అద్వైత్ రెడ్డి, శ్రీకాంత్ రెహమాత్, రాకేష్, తరుణ్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మే డే వేడుకలు

హైదరాబాద్ మే డే సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు మరియు విజయ డైరీ కార్మికులతో కలిసి ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మే డే సందర్భంగా కార్మికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు అందిస్తున్న సేవలే మన సమాజ నిర్మాణానికి బలమైన మూలస్తంభాలు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. వారి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.కార్మికుల ప్రోత్సాహం, ధైర్యంతోనే తెలంగాణ ఉద్యమం విజయవంతమైంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మేము ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. అనంతరం తార్నాక డివిజన్లోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం చేస్తున్న సన్నబియాన్ని లబ్ధిదారులకు అందజేశారు.

# నీట్ పరీక్షకు బందోబస్తు ఏర్పాటు

### సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, జె.ఎన్.టి.యు, ఐఐటి మరియు కెవి-స్కూల్ ఒడియఫ్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:ఈ నెల 4వ తేదీ ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్ వివరించారు. జిల్లాలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలలో 3320 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, మధ్యాహ్నం 2 - 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 125 బి.యన్.యస్.యస్, (144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడ్డానికి వీలులేదు అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకురాకూడదని, పరీక్ష కేంద్రం సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటుందని ఎస్పీ గుర్తు చేశారు.

అభ్యర్థులకు సూచనలు:

అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ తో పాటు గుర్తింపు కార్డ్, పాస్ ఫోటో సైజ్ ఫోటోలు-2, పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో-1, పారదర్శకంగా/ ట్రాన్స్పరెంట్ గా ఉండే వాటర్ బాటిల్ తీసుకొని రావాలి. బంగారు, వెండి తదితర నగలు వేసుకొని రాకూడదు. షూస్, సాక్స్ వేసుకొని రాకూడదు.

అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని జిల్లా ఎస్పీ గారు అభ్యర్థులు సూచనలు చేశారు.

ఈ సందర్భనలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్, జోగిపేట్ సిఐ అనిల్ కుమార్, సంగారెడ్డి రూరల్ క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా బసవ జయంతి వేడుకలు



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి మే 1(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:బసవ జయంతి సందర్భంగా ఎడ్ల బజార్ సమాజం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బసవ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, డోలహరణం, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గాంధీగా రాజు మాట్లాడుతూ బసవేశ్వరుని ఆశయాలను కాపాడాలని, ఆయన నడవడిక లో అందరూ నడవాలని అన్నారు. అనంతరం కార్యనిర్వాక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్ మాట్లాడుతూ కుల లింగ వర్ణ బేదం తేడ ఉండకుండదని పోరాడిన గొప్ప మహనీయుడు బసవేశ్వరుడు అని, సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి బసవేశ్వరుడు అని అన్నారు. అనంతరం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు చింత సాయినాథ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, అమ్మిశెట్టి మల్లేశం, ఆకుల శివకుమార్, వైశ్య సంఘం అధ్యక్షులు దిడ్డికే నాగేష్, వీరేశలింగత్ సమాజం ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశం,వీరు,వైద్యనాథ్, నర్సింలు,నాగు, మరియు మహిళా కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ,శశికళ, శిరీష,పల్లవి ,సంధ్యా ,రమా ,స్వాతి సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి, లలిత సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# నీటి క్వారీలో పడి మరో యువకుడు మృతి



మేడ్చల్ జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం అటవీ ప్రాంతంలో గల నీటి క్వారీలో పడి 18 ఏళ్ల దత్తు అనే యువకుడు మృతి చెందాడు. కాప్రా కు చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు యువకులు దత్తు, వినయ్ లు వేసవి కాలం కావడంతో ఈత కొట్టడానికి అని జవహార్ నగర్ లోని అడవి ప్రాంతంలో గల నీటి క్వారీ వద్దకు చేరారు. అందులోకి దిగి ఈత కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటి క్వారీలో ఒకరు దత్తు అనే యువకుడు మునిగిపోగా, మరొకరు వినయ్ అనే యువకుడు బయటకు వెళ్లి సమాచారం అందించాడు. ఈత రాకపోవడంతో నీటిలో దత్తు గల్లంతయ్యాడు.

ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఈత బృందాలచే గాలింపు కొనసాగించి, మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు జరుపుతున్నారు.

# కార్మికులహక్కుల సాధనకు సమరశీల పోరాటం చేయాలి

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్



కరీంనగర్ పురమల శ్రీనివాస్ చికాగో వీధుల్లో కార్మిక వర్గం చిందించిన నెత్తుటి చారికలు నేటికీ స్ఫూర్తిదాయకమని, పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం వంటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి కార్మికులపై ఉందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఉద్ఘాటించారు.

మే డే సందర్భంగా బొమ్మకల్ గ్రామంలో కాల్వ నరసయ్య యాదవ్ చిత్రపటం వద్ద జరిగిన మే డే వేడుకలో అరుణపతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ, అప్పటి దుర్మార్గపు ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కాలని ప్రయత్నించినా, వారి ఐక్య పోరాటం ముందు తలవంచక తప్పలేదని గుర్తు చేశారు. న్యాయమైన వేతనాలు, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, జీతంతో కూడిన సెలవులు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, కార్మిక సంక్షేమ చట్టాలు వంటి ఎన్నో విజయాలు ఆ పోరాటాల ఫలితమేనని ఆయన అన్నారు. నేడు పరిస్థితులు మళ్లీ మారుతున్నాయని, పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కార్మిక వర్గం మరింత ఐక్యంగా, సమైక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు.

సమానత్వం కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్క కార్మికుడు భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ ×కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కార్మికుల హక్కులను హరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఆటో రిక్షా, హమాలి కార్మికుల నుండి మొదలుకొని అడ్డా కూలీల వరకు ప్రతి ఒక్క కార్మికుడు "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే చారిత్రాత్మక నినాదంతో స్ఫూర్తి పొంది, సమానత్వం కోసం, తమ హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్మిక శక్తికి తిరుగులేదని నిరూపించే సమయం ఆసన్నమైందని పురమళ్ళ శ్రీనివాస్ అన్నారు

ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బొమ్మకల్ సిపిఐ గ్రామ కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, హమాలి నాయకులు మేకల చంద్రయ్య, రాయమల్లు,పాశం మోహన్, గాలిపెల్లి సుధాకర్, మాదరవేణి సంపత్, పెంటమీద ఐలయ్య, పుట్టపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక బీజేపీ నీ అడ్డుకుందాం

### గోషామహల్ నియోజక వర్గం లో పలు కార్మిక కూడళ్లలో సీటు జెండావిష్కరణలు పోరాటాలను ఉధృతం చేసేందుకు మేడే ప్రతిజ్ఞలు

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి** : 100 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి దోపిడి ధరలకు అనుకూలంగా మోడీ నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దుచేయాలని సీటు (c i t u) గోషామహల్ సీనియర్ నాయకులు పి. నాగేశ్వర్,జోన్ కన్వీనర్ కే. జంగయ్య,హైదరాబాద్ సౌత్ సీటు ఉపాధ్యక్షులు ఎల్.కోటయ్య,డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక ధినోత్సవం ప్రాధాన్యతను తెలిపారు.అనేక పోరాటాలు చేసి రోజుకు 8 గంటల పనిదినాన్ని సాధించుకున్న కార్మికవర్గాన్ని మోసం చేసేలా కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలున్నాయి అని వారు విమర్శించారు. ఈ పరిస్థితుల్లో కార్మిక పోరాటాలను ఉధృతం చేసి హక్కులను నిలబెట్టుకుంటామని మేడే పతావిష్కరణల సందర్భంగా హామలీలు, భవన్ నిర్మాణం,ఆటో,ట్రాలీ డ్రైవర్లు,రిక్షా తదితర రంగాల కార్మికులు 25 ప్రాంతాల్లో జరిగిన మేడే జెండావిష్కరణలు,బహిరంగ సభల్లో నేడు వందలాదిమంది పాల్గొన్నారు.వీటిలో తుపాకీ ఆంజనేయులు,ఎం.గోపాల్,పి.చెన్నయ్య,పి.కురుమయ్య,ఎం డి బాబా,జి.హనుమంతు, గోషామహల్ జోన్ ట్రాన్స్ పోర్ట్ నాయకులు బి.సత్యనారాయణ,జి.ఐలయ్య,కథలప్ప,ఎం. సంతోష్,జానీ బాయి,డి.రాజా, ఎమ్. రాజు ,జి.కొమరయ్య,జి నరసింహ తైతరులు పాల్గొన్నారు. ఈ మేడే జెండావిష్కరణలు గౌలిగూడ ,బేగం బజార్ లేబర్ అడ్డాల్లో,మహారాజ్ గంజ్, కిషన్ గంజ్,నాంపల్లి,గోషామహల్ హమాలీ మార్కెట్లలో మరియు ఏం జి.బి ఎస్ ఆటో స్టాండ్,ఉస్మానియా ఓ పి గేట్ ,అఫ్జల్ గంజి,కోటి ఉమెన్స్ కాలేజీ,బేగం బజార్ మట్టికశేరీ ఆటో,ట్రాలీ స్టాండ్లలో ఎర్ర జెండా ఆవిష్కరణలు,సభలు ఘనంగా జరిగాయి.

## మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ బి.అర్.టి.యు, బి.అర్.ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో నగరంలో పలుచోట్ల నిర్వహించిన మేడే వేడుకల్లో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు గంగుల కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా మున్సిపల్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తా వద్ద గల బి ఆర్ టి యు యూనియన్, ఆటో డ్రైవర్ యూనియన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. తదనంతరం సుభాష్ నగర్ లో గల భవన నిర్మాణ కార్మిక సంఘం, వ్యవసాయ మార్కెట్లో గల హమాలీ సంఘం ఆధ్వర్యంలో, అంబేద్కర్ నగర్లోని ఐఎఫ్టియు కార్పెంటర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొని. జెండాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడతూ.. మీ అందరి ఆశీర్వాదంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కార్మికుల సమస్యలను కృషి చేసేందుకు ఎల్లప్పుడు పోరాటం చేస్తానన్నారు.కేసీఆర్ సీఎంగా కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ సందర్భంగా గంగుల గుర్తు చేశారు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి కార్మికులను మోసం చేసిందని ఫైర్ అయ్యారు. సంవత్సరన్నర కాలంగా కరీంనగర్ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై మున్సిపల్ కార్మికులతో కలిసి త్వరలోనే జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇయ్యనున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , మాజీ కార్పొరేటర్లు మేచినేని అశోక్ రావు, కుర్ర తిరుపతి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దావ రాజమల్లు, పట్టణ అధ్యక్షులు సంపత్, మున్సిపల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పొన్నం లింగయ్య, ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షులు రాజేందర్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు బొంకురి రాములు, అమరి సంఘం అధ్యక్షులు రమేష్, నాయకులు సంపత్ మల్లేశం కార్మిక సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం విక్రయిస్తే లబ్ధిదారులకు రేషన్ కార్డు రద్దు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్



**ప్రజాబలం మంచిర్యాల మే 01:** అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,ఈ బియ్యం విక్రయించిన లబ్ధిదారుల రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు.చౌక ధరల దుకాణాల ద్వారా జిల్లాలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన 11 మంది రేషన్ కార్డుదారులు తాము ప్రభుత్వం ద్వారా పొందిన సన్నబియ్యంను విక్రయించిన సమాచారం మేరకు సంబంధిత లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేయడం జరిగిందని తెలిపారు.11మంది రేషన్ కార్డుదారులు అచలాపూర్ గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్ కు బియ్యం విక్రయించిన సమాచారంతో మహేష్ నివాసంలో తనిఖీలు చేయగా సన్నబియ్యం విలువలు లభించాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సంబంధిత రేషన్ కార్డుదారుల కార్డులను రద్దు చేయడం జరిగిందని తెలిపారు.నిరుపేదల కోసం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం విక్రయించినట్లయితే సంబంధిత కార్డులు రద్దు చేయడంతో పాటు కార్డుదారులు,బియ్యం కొనుగోలు చేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి.





**ప్రజా బలం ప్రతినిధి ములుగు జిల్లా.** రాఘవ పట్నం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిన. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం గోవిందరావు పేట మండలం రాఘవ పట్నం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పొన్నం రవీందర్, ధనసరి లింగయ్య, కృష్ణ వేణి కోరం రామ్ మోహన్ లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజాప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్ల గూడు లేని ప్రతి పేదోడికి ఇల్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయబడతాయని తెలిపారు.

అనంతరం మంత్రి సీతక్క బోర్ వేల్ ను ప్రారంభించినారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎం పి ఓ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కొరకు వేసవి శిక్షణ శిబిరాలు



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 01: వేసవిలో విద్యతో పాటు కళలు, చిత్రలేఖనం,పెయింటింగ్ లతో పాటు శారీరక కార్యకలాపాలలో విద్యార్థులకు శిక్షణ అందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారులతో వేసవి శిక్షణ శిబిరం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో కళలు,చిత్రలేఖనం, పెయింటింగ్, క్రీడాంశాలలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.శిక్షణ శిబిరాల నిర్వహణ కొరకు జిల్లాలోని 50 పాఠశాలలు సిద్ధంగా ఉన్నాయని,15 రోజుల పాటు శిబిరాలు నిర్వహించాలని, ఒక్కొక్క శిబిరానికి 50 వేల రూపాయల నిధులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి శిబిరంలో 100 మంది విద్యార్థులకు శిక్షణ అందించాలని,ఉపాధ్యాయులు, వాలంటీర్ల ద్వారా గ్రామ పంచాయతీల వారీగా శిబిరాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు శిబిరాలకు నాయకత్వం వహించాలని తెలిపారు.ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని,ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు విద్య లో ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ములుగు జిల్లా

**ప్రజా బలం ప్రతినిధి ములుగు జిల్లా**

(Rc No-1053/TGMSC&CCC/CSAT/2025-26, Dated: 30-04-2025) తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు %ఖూాజ - జూూా% 2026 పరీక్ష కోసం 2025-2026 విద్యా సంవత్సరంలో మైనారిటీస్ అభ్యర్థులకు (ముస్లిమ్స్, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోంది. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33% సీట్లు మరియు అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5% సీట్ల కేటాయించడం జరుగును.

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుంది. యుపిఎస్సి (సిఎస్ఎటి - 2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా తేది: 01-05-2025 నుండి ఆన్‌లైన్ https://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి మరియు దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ: 24-05-2025. మరియు ప్రవేశ పరీక్షా తేదీ :05-06-2025 న ములుగు జిల్లా లో గల తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలో (TGMREIS) నిర్వహించబడును. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని తెలియజేయనైనది. (సి ఎచ్ రవీందర్ రెడ్డి)జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, ములుగు జిల్లా

# ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదు.

**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా,** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. ఉన్నత చదువులు చదివి ఉన్నత

**జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత.**

**ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన.**

**ఉన్నత శిఖరాలు ఎరిగిన వారు జన్మభూమి కి సేవలు చేయాలి.**



శిఖరాలు ఎదిగిన ప్రతి ఒక్కరు తాము పుట్టిన జన్మభూమికి సేవలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రజా ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. విద్యను బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చిన్నతనం నుండే ఉత్తమ విద్యను అభ్యసించి అనుకున్న స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందినప్పుడే కుటుంబాలను పోషించుకుంటారని, ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఈ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతున్నదని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడానికి చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరంతో పాటు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర్ణత ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన



35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భగవంతునితో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అభినందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ పరీక్ష కొరకు మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 01 :** యు.పి.ఎస్.సి - సి.ఎస్ఏ.టి. 2026 (సివిల్ సర్వీసెస్) పరీక్ష కోసం 2025 - 26 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 మంది మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీలు) అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిక పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని తెలిపారు. సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ప్రొఫెషనల్/ సాధారణ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు ఆన్లైన్ లో https://cet.cgg.gov.in, www.tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని, జూన్ 5వ తేదీన జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పెద్ద పులి మృతి

నంద్యాల కొత్తపల్లి(మం) గుమ్మడాపురంలో పెద్దపులి అనుమానస్పద మృతి చెందింది. గుమ్మడాపురం బీట్ నల్లమల అటవీప్రాంతంలో పులి కళేబరం లభించింది. పెద్దపులి 20 రోజుల క్రితం మృతి చెందినట్లు అనుమానం. ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్లో ఘటన జరిగింది. వేటగాళ్ల ఉచ్చులో చనిపోయిందా.. అనారోగ్యంతో మృతిచెందిందా విచారిస్తున్నారు.

## భూ వివాదంలో ఘర్షణ.. పలువురికి గాయాలు

రంగారెడ్డి హయత్ నగర్ కోహెడ లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గతంలో ప్లాట్ల ఓనర్లు పిర్యాదుతో హైడ్రా కూల్చివేతల చెయగా మళ్ళీ బుధవారం తమ ప్లాట్ల వద్దకి వెళ్ళిన ప్లాట్స్ ఓనర్స్ పై ఫామ్ హౌస్ యజమాని అతని బంధువులు గొడ్డళ్లు, రాళ్లతో దాడికి దిగారు. ఘటనలో పలువురికి తలలు పగిలి గాయాలు అయ్యాయి. కోహెడ సర్వే నెంబర్ 951,952 లో ప్లాట్స్ ఓనర్స్ కి ఫాంహౌస్ యాజమాన్యకి మధ్య గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తుంది. కోర్టు డిక్రీ ఆర్డర్ లో ప్లాట్స్ క్లీన్ చేస్తుండగా ఫాంహౌస్ నిర్వాహకులు అడ్డుకున్నారు.

# శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల అపూర్వ విజయం – (ssc) పరీక్షల్లోనూ 100% ఉత్తీర్ణత




(రామచంద్రాపురం మండలం, సంగారెడ్డి జిల్లా) బీరంగూడ శిరిడి సాయి కాలనిలో గల శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ మరోసారి అద్భుతమైన ఫలితాలు సాధించింది. బుధవారం విడుదలైన పదవ తరగతి (%SSC%) పరీక్షల్లో పాఠశాల విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు. ముఖ్యంగా, పాఠశాలలోని 27 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించడం విశేషం. డి.వైష్ణవి అనే విద్యార్థిని అత్యధికంగా 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. దీంతో పాఠశాలలో సంబరాల వాతావరణం నెలకొంది. ఈ అపూర్వ విజయం విద్యార్థుల యొక్క నిరంతర శ్రమ, పట్టుదల మరియు అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోనుకుమార్ యాదవ్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘన విజయం కేవలం విద్యార్థుల యొక్క అవిరళ కృషి ఫలితమే కాకుండా, ఉపాధ్యాయుల యొక్క నిరంతర ప్రోత్సాహం మరియు వారి యొక్క అంకిత భావానికి కూడా తార్కాణమని కరస్పాండెంట్ బి.సుషిల్ వర్మ పేర్కొన్నారు. శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడమే ఈ అపూర్వ విజయానికి ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ సోను కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

అంతేకాకుండా, అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లిదండ్రులను, అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ పాఠశాల డైరెక్టర్ శ్రీమతి హరిప్రియ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల యొక్క అకుంఠిత దీక్ష, అలుపెరగని కఠోర శ్రమ మరియు వారి యొక్క బలమైన పట్టుదలే ఈ అద్భుతమైన విజయాన్ని సాధ్యం చేసిందని ఆమె గర్వంగా తెలిపారు.

ఈ ప్రత్యేక అభినందన కార్యక్రమంలో శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీమతి హరిప్రియ , కరస్పాండెంట్ శ్రీ సుషిల్ వర్మ గారు, ప్రిన్సిపల్ శ్రీ సోనుకుమార్ యాదవ్ గారు, ఇన్చార్జి శ్రీమతి మేఘన , పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులందరూ కలిసి విద్యార్థుల యొక్క ప్రకాశవంతమైన భవిష్యత్తును ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరాల్లోనూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఎమ్మెస్ స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (సిఐటియు ) ఆధ్వర్యంలో

## జెండా ఆవిష్కరించిన కంపెనీ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ టీ పెంటయ్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 1. (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం సూర్ రెడ్డి ఇటిక్యాల గ్రామ శివారులో గల ఎమ్మెస్ స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికులు మేడే సందర్భంగా ఈరోజు (సిఐటియు )ఆధ్వర్యంలోకంపెనీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి తెనుగు పెంటయ్య, జెండా ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమానికి (సిఐటియు ) జిల్లా కార్యవర్గ సభ్యుడు అందోల్ డివిజన్ ( సిఐటియు) కార్యదర్శి విద్యాసాగర్,ఈకార్యక్రమంలో పాల్గొని, ఈ సందర్భంగా ముందుగా అందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపి ఆయన మాట్లాడుతూ, ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఈరోజు కార్మికులకు పండుగ రోజు అని, ఎందుకంటే గతంలో 1889లో చికాగో నగరం అమెరికాలో కార్మికులు పని గంటలకు కోసం పోరాడి ఎంతోమంది అక్కడ రక్తం చిందించిన పరిస్థితి ఉండే, ఆ రోజుల్లో కార్మికులు 14 గంటలు పనిచేసే అవకాశం ఉండేది, పొద్దున 8 గంటలకు పనికి పోతే సాయంత్రం 10,11, గంటలకు ఇంటికి వచ్చేవారు, అంటే ఒక రకంగా చెబితే చిన్నపిల్లలు నిద్రలేవకముందే పనికి పోయి సాయంత్రం చిన్నపిల్లలు నిద్ర పోయిన తర్వాత ఇంటికి వచ్చేవారు, అంటే ఒక రకంగా వాళ్ళు తల్లిదండ్రులను గుర్తుపట్టే పరిస్థితి లేదు, ఆరోజుల్లో కార్మికులందరూ కులమతాలకు అతీతంగా మూడురోజులపాటుసమ్మె చేస్తే అక్కడే కార్మికులు ఎంతో మంది పోలీస్ కాల్పుల్లో చనిపోయిన పరిస్థితి చనిపోయిన కార్మికుల రక్తం మరకల బట్టలను పైకెత్తి ఎర్రజెండాగా మార్చిన



చరిత్ర, రక్తం మరకలతో తడిచిన జెండా ఈరోజు ఎర్రజెండాగా మారిందని అన్నారు, ఈ జెండా ఆషామాసి జెండా కాదని అందుకే ఈరోజు కార్మికులందరూ మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఆరోజు చేసిన పోరాటం వల్ల ఈరోజు 8 గంటల పని దినం మనకు ఉందని అన్నారు, ఈరోజు కార్మికులకు అనేక రకాల సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అందుకే మేడే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పోరాడాలి అని కార్మికులకు ఈరోజు కనీస వేతనం ఇవ్వాలి ఉద్యోగ భద్రత కల్పించాలి ( ఈఎస్ఐ పీఎఫ్ ) ఇవ్వాలి కార్మికులకు భరోసా కల్పించే రీతిన ఉండాలని అన్నారు, కానీ కార్మికులను ఈరోజు యాజమాన్యాలు శ్రమ దోపిడీ చేసే పరిస్థితి ఈరోజు ఉందని అన్నారు అందుకే ఈరోజు యాజమాన్యాలకు వ్యతిరేకంగా కార్మికులకు అండగా (సిఐటియు) ఉంటుంది, అందుకే ఈరోజు ఎర్రజెండా ఆశమాసి కాదని కానీ ఎంతోమంది వస్తుంటారు పోతుంటారు కానీ జెండా మాత్రం ఇలాగే ఉంటుందని అందుకే ఈరోజు పేదల పక్షాన కార్మికుల పక్షాన ఎర్రజెండా ఉంటుందని, గుర్తుంచుకోవాలి అందుకే ఈరోజు (సిఐటియు )ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఎర్రజెండా రెవరపలాడుతుందని అందుకే రాబోయే రోజుల్లో హక్కులు సాధించుకునే వరకు మేడే స్ఫూర్తితో ప్రతి ఒక్క కార్మికులు ముందుకు రావాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ కార్మికులు (సిఐటియు )కంపెనీ కార్మిక సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.....

# పందెంవాగు బఫర్ జోన్ రహదారి కట్టడి




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 మే 2025** గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ నాయకులు పుప్పాలగూడ లోని తిరుమల హిల్స్ పరిసర ప్రాంతం ప్రజలను కలుసుకొని స్థానిక సమస్యల సేకరణలో భాగంగా: రోడ్డు నంబర్ 14 పందెం వాగు వరకూ విస్తరించి ఉండగా బఫర్ జోన్ రహదారి స్థలాన్ని రాజకీయ పరపతితో రిజిస్టర్ చేయించుకొని అడ్డుగా గోడ కట్టడం వలన, ఆ ప్రక్కనే మట్టి దిబ్బల మూలంగా వర్షాకాలంలో పై నుండి వచ్చే వరద నీరు సాఫీగా వాగులోకి వెళ్ళడానికి అవకాశం లేనందువలన అట్టి వరద నీటికి కొన్ని అపార్ట్మెంట్లు ముంపుకు గురవుతున్నావని వాపోయారు. రహదారికి అడ్డుగా కట్టిన స్థలంలో 4 ఇంచిల నీటి సరఫరా పైప్ లైన్ ఉందన్న విషయం కూడా వెల్లడించారు. మంచినీటి సరఫరా సరిగా లేకపోవడంతో, బోరింగులలో నీటిమట్టం లేనందువలన ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధార పడుతున్నామని ఇదే సాకుగా వారు నిలువు దోపిడీ చేస్తున్నారని అల్లాడి పోతున్నారు. రోడ్డు నంబర్ 14 చివరలో విద్యుత్ సరఫరా సరిగా లేదని పై పెచ్చు వీధి దీపాలు వెలగడం లేవని చిమ్మ చీకటిలో బయటకు రావడానికి స్థానికులు జంకుతున్నారని తెలిపినారు. సంబంధిత



అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనులు సక్రమముగా సరి చేయాలని బి.ఆర్.ఎస్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్ రెడ్డి, బుద్ధోలు బాబు, బండమీది మల్లేష్, రాజేంద్ర ప్రసాద్, భాను చందర్, సుమనళిని, యాలాల కిరణ్ డిమాండ్ చేస్తున్నారు.

# పదవ తరగతి టాపర్ ను సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు.

## శాలువాతో ఘనంగా సన్మానించిన న్యాయవాదులు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను అత్యధికంగా 585 మార్కులు సాధించిన వేములవాడ బార్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కనికరపు శ్రీనివాస్ కుమారుడు, కనికరపు జీవన్ ను వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ హాల్లో న్యాయవాదులు కనికరపు జీవన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, కముటం అంజయ్య, భోగి కార్ శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బొజ్జ నరేష్, గుజ్జె

# వేములవాడలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కామ్రేడ్ గుమ్మి పుల్లయ్య భవన్లో 139వ మే డే ను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాముల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ 139 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కార్మికుల బ్రతుకులు మారడం లేదని, 8 గంటల పని విధానం అమలు కావడం లేదని, కనీస వేతనాలు నేషనల్ పే స్కేల్ చెప్పిన విధంగా అమలు జరగడం లేదని, కాంట్రాక్ట్ అని, ఔట్సోర్సింగ్ అని ప్రజాస్వామ్యంలోనే దోపిడీ చేస్తున్నారని ఈ విధానాలు మారాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ లుగా అమలుపరచడాన్ని ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి గాజుల పోశెట్టి, మండల కార్యదర్శి శ్రీ రాముల నరసయ్య, ఎల్లా దేవరాజ్, మున్సిపల్ నాయకులు, పందుల మల్లేశం, నరసయ్య, కె.వి అనసూయ, పెంట గట్టవ్వ, భూమవ్వ, వాల్మీకి, ఊర్మిళ, పుష్పలత, పెంట రాజవ్వ, పెంట నరేష్, పెంట మల్లేశం, బిగుళ్ల మల్లేశం, సుంకపాక పరశురాం, కోరేపు క్రాంతి, కోరవు శ్రీను, కల్లెపెల్లి నర్సయ్య, పండుగ పోచమల్లు, పండుగ చంద్రయ్య తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పివిఆర్ పవర్ హిట్టర్ బాక్స్ క్రికెట్ అండ్ మోర్ ఏర్పాటు



## 19 లక్షలతో ఏర్పాటు

## తలెల్మా కాంగ్రెస్ యూత్ నాయకుడు వీరారెడ్డి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 1, (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలోని సంగుపేట గ్రామ శివారులో జంక్షన్ సంగుపేట జంక్షన్ జోగిపేట ఎగ్జిట్ నెంబర్ 61 గల రోడ్డు పక్కన ఉన్న పివిఆర్ పవర్ హిట్టర్ బాక్స్ క్రికెట్ అండ్ మోర్ నీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించాడు, ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, క్రీడాకారులతో యువత రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి అని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉండి ప్రోత్సహిస్తుంది కావున యువత మొత్తం క్రీడారంగంలో ముందంజలో ఉండాలని బాక్స్ క్రికెట్ కి యువతీ యువకుల కోసం బాక్స్ క్రికెట్ కోసం 19 లక్షలు ఖర్చు చేసి ఏర్పాటుచేసిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వీరారెడ్డికి, అభినందనలు తెలిపిన ఆవుల రాజిరెడ్డి, అక్కడకు వచ్చిన యువత తో కొద్దిసేపు మాట్లాడి వారితో కొద్దిసేపు క్రికెట్ కూడా ఆడారు, ఈ కార్యక్రమంలో జోగిపేట సిఐ అనిల్ కుమార్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, మండల అధ్యక్షుడు శివరాజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాలేదు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చోటు ఖాన్, సోహెల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వ కుల గణనకు రాహుల్ గాంధీ పట్టుదలే కారణం. వేములవాడ కాంగ్రెస్ శ్రేణులు.

## హనుమాజీపేటలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, మంత్రుల, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దేశవ్యాప్తంగా కుల గణనకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో, ఇది కేవలం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పట్టుదల వల్లే సాధ్యమైందని వేములవాడ రూరల్ కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. గురువారం రోజున హనుమాజీపేట గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వా విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ కాంగ్రెస్ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గతంలో భారత్ జోడో భరోసా యాత్రలో కుల గణన పై మునుపెన్నడూ లేని స్థాయిలో చర్చకు తెర తీశారు. సామాజిక న్యాయం కోసం చేసిన అతని పోరాటం ఫలించింది. మోడీ ప్రభుత్వం దిగివచ్చి కుల గణనకు ఆమోదం తెలిపింది అని ఆయన వ్యాఖ్యానించారు. కుల గణన ద్వారా దేశంలో వాస్తవిక సామాజిక స్థితిగతులు తెలుస్తాయని, అందువల్ల ప్రభుత్వాలు నూతనంగా రూపొందించే సంక్షేమ పథకాలు, విధానాలు లక్ష్యసాధికారతతో ఉండగలవని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల ఎల్లయ్య, జిల్లా డిసిసి కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్, రూరల్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుక ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యక స్రవంతి - హరి నందన్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇరువాల మల్లేశం, సయ్యద్ ఆదిల్ పాషా, చింతలపూడి రాజు, దశరథం, చంద్రం శ్రీనివాస్, జంకే సత్తయ్య, రాజు, భూమయ్య, ఎల్లయ్య, మల్లేశం, నారాయణ, కైలాసం, అనిల్ జావేద్, సంపత్, శారద, బొల్లారం, హనుమాజీపేట గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం" మే డే" స్ఫూర్తితో పోరాడుదాం.

## కార్మిక వర్గ హక్కుల సాధనకై ఉద్యమిద్దాం.
## సిఐటియు ఆధ్వర్యంలో బోయినపల్లి మండల కేంద్రంలో మే డే జెండా ఆవిష్కరణ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** బోయినపల్లి మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికుల ఆధ్వర్యంలో గురువారం రోజున మేడే కార్మిక దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకోవడం జరిగింది. 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరం హే మార్కెట్లో 8 గంటల పని విధానం, వెట్టి చాకిరి విముక్తి, కనీస హక్కుల కోసం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటాన్ని సహించలేని పోలీసులు, యాజమాన్యాలకు తొత్తులుగా మారి జరిపిన మారణకాండ, ఎదురుకాల్పులలో 8 మంది కార్మికులు అమరులయ్యారు. వేలాది మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. అనేకమంది కార్మికులపై అక్రమ కేసులు బనాయించారు. 139 సంవత్సరాల క్రితం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటం ఫలితంగా కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పని దినంతో పాటు కొన్ని హక్కులు దక్కాయి.

కానీ నేటి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి భారత దేశంలోని బడా పెట్టుబడిదారులు గా పేరుగాంచిన అంబానీ, ఆదానిలాంటి పెట్టుబడిదారులకు లాభం చేకూరి విధంగా, దేశ సంపదను వారికి కారు చౌకగా కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నది. స్వాతంత్రం రాకముందే కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, యజమానులకు, కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబరు కోడ్లను తీసుకువచ్చి పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టింది. భవిష్యత్తులో కార్మికులు కనీస వేతనాలపై ప్రశ్నించకుండా, సంఘం పెట్టుకోకుండా వీలు లేకుండా కార్మికులను కట్టు బానిసలుగా చేసి వారి శ్రమను దోపిడీ చేసే విధంగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుంది. ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు మతం పేరుతో, కులం పేరుతో, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, దేశభక్తి పేరుతో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపద కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, డిమాండ్లు నెరవేరుస్తామని హామీలు ఇచ్చి ఇప్పటికి 15 నెలలు అవుతున్న కూడా ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, మరియు స్థానిక హమాలి సంఘం అధ్యక్షులు రాజనర్సు, లచ్చయ్య, పెగ్గర్ల శంకర్, పొత్తూరి నర్సయ్య, మరియు పవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎడపల్లి బాబు, బొజ్జ శ్రీను, రాజలింగం, ఎడపల్లి రాజు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# విధిరాతకు తలవొగ్గింది, పది పరీక్షలలో నెగ్గింది.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల నాగ చైతన్య (15) అనే బాలిక మల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ రెండు నెలల క్రితం జరిగిన పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా రాసింది. కానీ విధి ఆ విద్యార్థినితో చెలగాటమాడింది. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నాగచైతన్య తీవ్ర అనారోగ్యం కారణంగా ఏప్రిల్ 17వ తేదీన ప్రాణాలు విడిచింది. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నాగ చైతన్య 510 మార్కులు సాధించి, మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏకంగా మొదటి స్థానం దక్కించుకుంది. ఇట్టి విషయాన్ని మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగ చైతన్య తల్లిదండ్రులకు విషయం తెలుపగా వారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చి తమ కూతురు సాధించిన ఘన విజయాన్ని చూసి, కూతురు తమ మధ్య భౌతికంగా లేకున్నా, తన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వారు రోదించిన తీరు పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని విద్యార్థులు సైతం తీవ్ర భావద్వేగానికి లోనయ్యారు.

# ఐ.ఎన్.టి.యూ.సి ఆధ్వర్యంలో మే డే వేడుకలు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 1: ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకుని మందమర్రి ఐ.ఎన్.టి.యూ.సి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకల్ని నిర్వహించారు. గురువారం మందమర్రి పట్టణంలోని పాత బస్టాండులో ఫ్లైఓవర్ కింద జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ అమెరికాలోని చీకాగో నగరంలో లో 1886వ సంవత్సర%శీ%లోని జరిగిన కార్మిక ఉద్యమంలో రోజుకు 8 గంటలు పని వేళలు మాత్రమే వుండాలని ఉద్యమం జరిగిందన్నారు. ఆ ఉద్యమంలో లక్ష మంది కార్మికులు పాల్గొన్నారని కార్మికులను అనిచివేసేందుకు జరిగిన కాల్పుల్లో వంద మందికి పైగా కార్మికులు మరణించడం జరిగిందన్నారు. ఆ చనిపోయిన వంద మందికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1 న మే డే జరుపుకోవడం జరుగుతుందని రంజిత్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో కార్మికులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






27 ఏప్రిల్ రోజున పెహల్ గావ్ లోని బైసరీన్ వ్యాలీలో పర్యటిస్తున్న సందర్శకులపై దాడిచేసి కాల్పులు జరిపి 26 మందిని చంపడం కొంత మందిని గాయ పరచడం దారుణమని, పిరికి పంధ, హేయమైన చర్య అని అట్టి దాడిని ఖండిస్తూ మణికొండ పరిధిలోని ల్యాంకో హిల్స్ నుండి మర్రి చెట్టు కూడలి వరకు భారత్ మాతకి జై, టెర్రరిజం నశించాలి, దూద్ మాంగేతో ఖీర్ దేంగే కాశ్మీర్ మాంగేతో చీర్ దేంగే లాంటి నినాదాలతో బుధవారం రోజున పాదయాత్ర క్యాండిల్ లైట్ ర్యాలీ నిర్వహించడం జరిగినది, ఇందులో హ్యూమన్ రైట్స్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు శరద్ సింగ్ ఠాకూర్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ కర్ణాటపు, తెలంగాణ రియల్ ఎస్టేట్ సఫ్ఫరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లూరు శ్రీనివాస్, చైర్మన్ బండ రాంరెడ్డి, ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి ఉపేంద్రనాథ్ రెడ్డి, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, విశ్వగురు ట్రస్టు వేణుగోపాల్, టీచర్స్ ఫెడరేషన్ విజయ్ సింగ్, అమిత్ భరద్వాజ్ లతో పాటు స్థానికులు, దేశ ప్రేమికులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం కావించినారు.

# వేములవాడలో మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ 30-04-2025** బుధవారం రోజున భారత ప్రధాని నరేంద్ర మోడీ జనగణన తో పాటు, కుల గణన కూడా చేస్తామని తెలిపిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ పార్టీ పక్షాన వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ జనగణన చేస్తూ, కుల గణన కూడా చేయడానికి నిర్ణయం తీసుకున్నారు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా మోడీ ప్రభుత్వం కొనసాగుతుందని తెలియజేస్తూ, రాహుల్ గాంధీ కుల గణన అని బీరాలు పలుకుతుంటే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం బీసీ కుల గణన మాత్రమే చేసి అందులోనూ మైనార్టీలను బీసీలుగా చేర్చడం చాలా దుర్మార్గకరమైన చర్యని దీని ద్వారా బీసీలకు ఎంతగానో అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సీనియర్ నాయకులు రవి కిషోర్, కిషన్ రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 139వ " మే డే " రోజున హమాలీ కార్మిక సంఘం కార్యాలయం ఎదుట జండా ఆవిష్కరించిన పొలాస. నరేందర్.

**కార్మికుల కనీస వేతన సవరణ చట్టాలను, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, సంపూర్ణంగా, పటిష్టవంతంగా ప్రభుత్వాలు అమలు చేయాలి.**
**సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమంపై అమలు చేస్తున్న పాత చట్టాలను పక్కకు పెట్టి కొత్త చట్టాలను అమలు చేయాలి.**
**వేతన సవరణలో జాప్యంతో కార్మికులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు.**




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** 139 ఏండ్ల " మే డే " అంతర్జాతీయ కార్మిక దినోత్సవం శుభ సందర్భంగా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులోని మండల హమాలి కార్మిక కార్యాలయం ఎదుట మండల కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పోలాస నరేందర్ మే డే పథకాన్ని ఆవిష్కరించారు. పతాకావిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో పట్టణంలో కార్మికులు 18 గంటల పని దినాలను వ్యతిరేకిస్తూ, ఎనిమిది గంటల పని కావాలని జరిపిన ప్రదర్శన పై అమెరికన్ పోలీసులు జరిపిన కాల్పులలో 8 మంది కార్మికులు బలైనారని, చికాగో కార్మికులు ఉద్యమించిన రోజున అంతర్జాతీయ మే డే దినోత్సవాన్ని కార్మికులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన చట్టాలు, చట్టబద్ధంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా, పటిష్టవంతంగా అమలు జరగడం లేదని, నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరములకు ఒక మారు సవరణ జరగాల్సి ఉన్న కార్మికుల చట్టాలను సవరణ చేయకుండా పాత చట్టాలనే అమలు చేస్తున్నారని, పాత కార్మిక చట్టాలకు స్వస్తి చెప్పి కొత్త చట్టాలను చట్టపరంగా, శాస్త్రీయంగా అమలు చేసి సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరములకు ఒక మారు తప్పనిసరిగా కనీస వేతన సవరణను ఖరారు చేయాలని కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ కొత్త చట్టాలను ఏర్పాటు చేయకుండా, ప్రభుత్వాలు పాత చట్టాలనే అమలు చేస్తూ కాలయాపన చేయడం చాలా బాధాకరమని నరేందర్ తన ఆవేదన వ్యక్తపరిచారు. పెరుగుతున్న జీవన ప్రమాణాలు, మార్కెట్లో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు, విద్య, వైద్యం అత్యంత కీలకం కావడం అవి ఖరీదు కావడంతో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవనాన్ని సాగిస్తున్నారని నరేందర్ మనోవేదన చెందారు. రెక్కలు ముక్కలు చేసుకుని, ఎంతో శ్రమపడినప్పటికి, శ్రమను చమటగా మార్చినప్పటికీ మంచి జీవనాన్ని కొన సాగించలేకపోతున్నారని, కార్మికుల పిల్లల భవిష్యత్తుకు మంచి విద్యను, వైద్యాన్ని అందించలేకపోతున్నారని కార్మికులు నిరాశ, నిస్పృహకు లోన్ అవుతున్నారని, వెంటనే పాత కార్మిక చట్టాలకు స్వస్తి చెప్పి, కొత్త చట్టాలను అమలు చేయాలని, అలాగే నిరుపేద కార్మికులకు ఉపాధి, నివేషణ స్థలాలను, ఇందిరమ్మ ఇండ్లను, పెన్షన్లను తక్షణం మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గజ్జల శేఖర్, ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య, సంఘం నాయకులు లింగాపురం పోచమల్లు, బేగిని కిషన్, వేల్పుల ఎల్లయ్య, బొడ్డు శేఖర్, చంద్రగిరి నందయ్య, గుండం దాసు, అంగులూరి గుణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయాలననే నిర్ణయాన్ని స్వాగతించిన ప్రభుత్వ విప్. ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గతంలో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంలో దేశంలో ఉన్న అసమానతలను తొలగించి కుల గణన చేయాలని సంకల్పించారు. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేయడం జరిగింది. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని దాన్ని చట్టంగా మార్చి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని కోరడమైనది. నాడు రాహుల్ గాంధీ పోరాటం, రేవంత్ రెడ్డి ఆలోచన దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని సంకల్పించారు. నేడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నాం . కుల గణన చేయడం ద్వారా మన రాష్ట్రం దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలిచింది. వెనుకబడిన వర్గాల లెక్క తేల్చి వారికి ఉద్యోగ, విద్యా రాజకీయంగా రిజర్వేషన్ కల్పించాలని భారత్ జోడోయాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సంకల్పించారు.

బీసీ బిడ్డగా తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశపెడితే బలపరిచే అవకాశం నాకు లభించింది అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన నిర్వహించి, బీసీల సంఖ్య 56.36 శాతంగా లెక్క తేల్చారు.

బీసీ బిడ్డలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నాము.

కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.

జంతర్ మంథర్ వద్ద ధర్నాలో వివిధ పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు తెలపడం జరిగింది.

దేశంలోనే పలు రాష్ట్రాల్లో కుల గణన చేస్తామని పలు రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానించాయి.

దేశంలో కుల గణనపై జరుగుతున్న ఒత్తిడి తట్టుకోలేక బిజెపి ప్రభుత్వం దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆనాడు కుల గణన చేసి వారి రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారు.

తప్పని పరిస్థితుల్లో బిజెపి ప్రభుత్వం దిగి వచ్చింది.

బిజెపి, బి ఆర్ ఎస్ వారు మేము చేసిన కుల గణనపై తప్పుడు ఆరోపణలు చేశారు.

ప్రతి దాన్ని రాజకీయ కోణంలో చూడడం మానుకోవాలని ఆయన కోరారు.

రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

# పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి మే 01 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా సంవత్సరం వైశాఖ మాసంలో మొదటి గురువారం పంచమి రోజున వివాహ ముహూర్తాలు బాగా ఉండడంతో రాజకీయనాయకులకు పాల్గొనడం తప్పడం లేదు రఘు నాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన ధనియాకుల రామ నరసయ్య- కస్తూరి ల కుమారుడైన సాయిరాం యాదవ్ భవానిల వివాహం కామేపల్లి మండలం రుక్కి తండ గ్రామానికి చెందిన లకావత్ శంకర్, పార్వతి కూతురు ఝాన్సీ సిద్దు వివాహానికి, కామేపల్లి మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన తేజ వత్ బలరాం నాయక్ - రామి ల కుమారుడు రమేష్ సరితా బాయ్ ల వివాహం మరియు వండితాపురం గ్రామానికి చెందిన దేరంగుల తిరపయ్య మనవరాలు సుకన్య లక్ష్మీనారాయణ వివాహం మరియు పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు, శిరీష ల కుమారుడైన నిరూప్ - అలేఖ్య ల వివాహ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, సాంప్రదాయాలు కనుగుణంగా పెద్దల ఎదుట ఒక్కరైన మీరు అన్యోన్య దాంపత్యంతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ పండగ శ్రీనివాస్ యాదవ్ అంబడిపూడి సత్యనారాయణ జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బత్తుల ఉపేందర్, తురక బిక్షం జోనబోయిన పాపయ్య, కృష్ణ, నల్లపునేని వినోద రావు, బాలు కిషన్ రాము, భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, నరసింగుల వీరన్న చల్ల సాంబయ్య, గుగులోత్ రవి, భానోత్ వీరన్న బిచ్చు సత్తి చిట్టిబాబు, పరిమిశెట్టి సాంబయ్య, రాములు అశోక్,మేకల



# విద్యుత్ ఉద్యోగుల మేడే ఉత్సవాలు.

## TGUEEU-CITU



**ఖమ్మం ప్రతినిధి మే 01 (ప్రజాబలం)** ఖమ్మం విద్యుత్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటి అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో పలుచోట్ల మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. పాల్గొని ప్రసంగించిన ఎం. ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పలుచోట్ల ర్యాలీ నిర్వహించారు జండా ఆవిష్కరించి సమావేశాలు నిర్వహించినారు దీనిలో అన్ని రకాల కార్మికులు పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు సత్యనారాయణ రెడ్డి సీతయ్య, కృష్ణమూర్తి గంటా శీను ,గోపిరెడ్డి రామయ్య, రాజశేఖర్ సత్యనారాయణ ,బూరుగు రవి, ఎల్వి కృష్ణారావు శ్రీకాంత్ దావూ ద్ నీలా తదితరులు పాల్గొన్నారు ట్రాన్స్కో డిస్కా%శీ% కార్మికుల మేడే జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ గారు ఈ సందర్భంగా కార్మికుల హక్కుల కోసం విద్యుత్ శాఖలో రావలసిన సౌకర్యాల కోస%శీ% దేశవ్యాప్త భారత బందులో విద్యుత్ ఉద్యోగులు పాల్గొనబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేసి, హక్కుల కోసం యూనియన్ లకు అతీతంగా పాల్గొనవలసినదిగా ఉద్యోగ భద్రత కోసం భవిష్యత్తు కోసం కార్మికులంతా ఏకం కావాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నొక్కి చెప్పినారు ఖమ్మం లో అనేక సెంటర్లలో ఖమ్మం రీజినల్ కమిటీ టౌన్ డివిజన్ కమిటీ ,రూరల్ డివిజన్ కమిటీ, ఏదు లాపురం సబ్ డివిజన్ కమిటీ కూసుమంచి సబ్ డివిజన్ కమిటీ ,లింగాల కమిటీ మధిర సబ్ డివిజన్, వైరా, సత్తుపల్లి ,ఏనుకూరు అనేక చోట్ల మేడే జెండాలను సిఐటియు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి జండా ఎగరవేసి కార్మికుల హక్కుల కోసం 20 న భారత్ బంద్ కోసం కార్మికులను సిద్ధపరిచి ప్రసంగించినారు

# విజయ దుందుభి మోగించిన హంసిని డీజి స్కూల్.

## నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ

## నాణ్యమైన విద్యాబోధన అందించడమే మా పాఠశాల ధ్యేయం కరస్పాండెంట్ నరాల సంతోష్.




**వేములవాడ టౌన్ - మే 02 ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వేములవాడ పట్టణానికి చెందిన హంసిని డీజీ స్కూల్ విజయ దుందుభి మోగించింది. మొత్తం 2024-25 విద్యా సంవత్సరానికి గాను 47 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై, 100% ఉత్తీర్ణత సాధించారు. రుక్విత్ అనే విద్యార్థి 570/600, శాన్వి570/600, మహావీన్ 568/600, సాయి చరణ్ 566/600, వైశాలి 561/600, మార్కులు సాధించి హంసిని డిజి స్కూల్ కీర్తి కిరీటాన్ని మరోసారి ఎగురవేశారు. 47 మంది విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు500 పైగా మార్కులు సాధించి వేములవాడ పట్టణంలో నెంబర్ వన్ స్థానంలో హంసిని డీజీ స్కూల్ సొంతం చేసుకుంది. ఈ విజయానికి సహకరించిన విద్యార్థులకు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు, అలాగే పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ అభినందనలు తెలియజేస్తూ మంచి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే మా పాఠశాల ధ్యేయం అనీ అన్నారు.

# బీజేపీ సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాడాలి

## హక్కుల సాధనకు సమరశీల పోరాటాలు

## ఘనంగా మేడే దినోత్సవం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా మే 01:** కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బీజేపీ సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు దొంద ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలో కార్మికులతో కలిసి మే డే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చికాగో అమరుల రక్తంతో తడిసి ఎర్రజెండా గా అవతరించింది అన్నారు. కార్మికులను 16 గంటలు పని చేస్తూ కట్టు బానిసలుగా తయారు చేస్తూ నిరంకుశంగా అణచివేస్తున్నందుకు నిరసనగా 1886లో అమెరికాలోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీ నిర్వహించినారు. అట్టి రాలిపై పోలీసులు జరిపిన కాల్పులలో ఎంతోమంది కార్మికులు వీర మరణం పొందారన్నారు. వారి పోరాట ఫలితంగా ప్రపంచమంతా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు కోడు లుగా మారుస్తూ కార్మిక హక్కుల్ని హరిస్తుందనితెలిపారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గమంతా సంగటితమై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను రక్షించుకొనటానికి సమరశీల పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమిస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత,పిఎఫ్,ఈ ఎస్ ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధత హక్కులను అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో రెడ్డి మల్ల ప్రకాశం, కళ్యాణం రవి, సునీల్, కార్మికులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న రాంశెట్టి నరేందర్ - అవార్డును అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 1:** మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ అత్యున్నతస్థాయి అవార్డు "శ్రమశక్తి" అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రుల చేతుల మీదుగా కె.కె - 5 గనిలో అసిస్టెంట్ చైన్ మాన్ గా విధులు నిర్వహిస్తున్న ఐ.ఎన్.టీ.యూ.సీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ అందుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనకు ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి కి, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ కి ఎల్లపుడు రుణపడి ఉంటానని అన్నారు. ఈ అవార్డు తన పై ఇంకా బాధ్యతను పెంచిందని, కార్మికుల న్యాయమైన హక్కులకై, వారి సమస్యల పరిష్కారానికై పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టీ.యూ.సి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర సంయుక్త కార్యదర్శి జగన్నాథ చారి, ఏరియా కార్యదర్శి దొరిశెట్టి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాస్, సంపత్,బాబు తదితరులు పాల్గొని నరేందర్ కు అభినందనలు తెలిపారు.

# మాజీ సర్పంచ్ గడిగొప్పుల రజినీ సురేందర్ ఆర్థిక సహాయం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 01 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కన్నేపల్లి లోని గత వారం రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మరణించిన మగ్గిడి రాజయ్య,వారి కుటుంబానికి కన్నేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గడికొప్పుల రజిని-సురేందర్ 25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. గురువారం ఈ కార్యక్రమంలో తోట లచ్చన్న, చుంచు వెంకటేష్,ముత్తె ఉమేష్, సాట్ల రాజన్న,ముత్తె మల్లేష్, సకలి పోచయ్య,బొరే పొచ్చన్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com